# జర్నలిస్ట్ డైరీ

తెలుగు దినపత్రిక








సంపుటి :12 సంచిక :321 గురువారం 23-7-2026 పేజీలు:8 వెల:3 https://www.epaperjournalistdiary.com/


## నిరసనకారుల జోలికి రావొద్దు



- ఆత్మహత్య చేసుకున్న విద్యార్థులకు కోటి పరిహారం
- మంత్రి రాజీనామా చేయాలి
- ప్రభుత్వం హామీ ఇస్తే దీక్ష విరమిస్తా
- ఆస్పత్రి నుంచి వాంగ్చుక్ లేఖ
- 25వ రోజుకు ఆమరణ దీక్ష

2

## జంతర్‌మంతర్‌లో మళ్లీ టెన్షన్!



2

- పోలీసుల పైకి రాళ్లు.. బాటిళ్లు దాడి
- ఐదుగురు పోలీసులకు గాయాలు..
- నిరసనకారులపై టియర్‌గ్యాస్ ప్రయోగం
- భారీగా మోహరించిన ఢిల్లీ పోలీసులు, ఆర్‌పీఎఫ్ బలగాలు

## మోడీ క్షమాపణ చెప్పాలి

కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌తో రాజీనామా చేయించాలి

- విద్యార్థులపై పాశవిక దాడిని ఖండిస్తున్నాం
- ఇంటర్ ఫలితాల్లో కేటీఆర్ బినామీ సంస్థ గ్లోబరీనా అవకతవకలు.. ?
- మోడీపై పోరాటానికి కాంగ్రెస్ సిద్ధం
- ఆయనను గద్దె దించి.. రాహుల్ గాంధీని ప్రధానిని చేసుకుందాం
- కొడంగల్ అంబేద్కర్ చౌరస్తా వద్ద ధర్నాలో సీఎం రేవంత్‌రెడ్డి

కొడంగల్

దేశ ప్రజలకు ప్రధాని నరేంద్ర మోడీ క్షమాపణ చెప్పి.. కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌తో రాజీనామా చేయించాలని సీఎం రేవంత్ రెడ్డి డిమాండ్ చేశారు. నీట్ పేపర్ లీక్‌పై పోరాటం చేస్తున్న విద్యార్థులకు మద్దతుగా నిలిచిన రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీపై కేంద్ర ప్రభుత్వ వైఖరిని తీవ్రంగా ఖండించారు. శాంతియుతంగా నిరసన తెలిపితే పాశవికంగా దాడులు చేస్తారా అని ప్రశ్నించారు. రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీతో పాటు ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద విద్యార్థులపై పోలీసుల దాడిని, కేంద్ర ప్రభుత్వ వైఖరిని ఖండిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కొడంగల్‌లో భారీ నిరసనా ర్యాలీ చేపట్టారు. అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. రాహుల్ గాంధీపై జరిగిన దాడి చిత్రాలతో కూడిన బ్యానర్‌తో ఎమ్మెల్యేలు, స్థానిక నాయకులతో కలిసి సీఎం కాలినడకన అంబేద్కర్ చౌరస్తాకు చేరుకున్నారు. అక్కడ మహనీయులు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. అనంతరం ముఖ్యమంత్రి మాట్లాడారు. నీట్ పేపర్ లీక్‌తో బీజేపీ ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్‌ను

-మిగతా 3 లో





## మా సమయాన్ని వృథా చేయొద్దు'..

- విద్యార్థుల పిటిషన్‌పై సుప్రీంకోర్టు
- చలో సంసద్ నిరసనలో పోలీసుల చర్యలపై తక్షణ విచారణకు నిరాకరణ
- వీడియోలు పరిశీలించేందుకు సమయం లేదన్న సీజేఐ జస్టిస్ సూర్యకాంత్
- విద్యార్థులపై పోలీసులు అమానుషంగా వ్యవహరించారంటూ పిటిషన్
- జంతర్‌మంతర్ వద్ద ఉద్రిక్తత.. లాఠీఛార్జ్, బాష్పవాయు ప్రయోగం
- ఢిల్లీ హైకోర్టు కూడా అత్యవసర విచారణకు నిరాకరణ
- సాధారణ ప్రక్రియలోనే పిటిషన్ విచారణకు అవకాశం

న్యూఢిల్లీ

జాతీయ స్థాయి పరీక్షల్లో అవకతవకలను నిరసిస్తూ విద్యార్థులు చేపట్టిన 'చలో సంసద్' కార్యక్రమంలో పోలీసుల చర్యలను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌పై తక్షణ విచారణకు సుప్రీంకోర్టు నిరాకరించింది. పిటిషనర్ తరఫు న్యాయవాది విద్యార్థులపై పోలీసులు దాడి చేశారని, దీనికి సంబంధించిన వీడియో ఆధారాలు ఉన్నాయని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. వాటిని పరిశీలించి త్వరగా విచారణ చేపట్టాలని కోరారు. దీనిపై స్పందించిన సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం.. "వీడియోలు చూడడానికి మా వద్ద సమయం లేదు. మా సమయాన్ని వృథా చేయొద్దు" అంటూ తక్షణ విచారణ అభ్యర్థనను తిరస్కరించింది. నీట్ వంటి జాతీయ పరీక్షల్లో అక్రమాలు జరిగాయని ఆరోపిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ విద్యార్థులు, యువత 'చలో సంసద్' కార్యక్రమాన్ని నిర్వహించారు. జూలై 20, 21 తేదీల్లో జంతర్‌మంతర్ వద్ద జరిగిన ఈ నిరసన ఉద్రిక్తంగా మారింది. పార్లమెంట్ వైపు వెళ్లేందుకు ప్రయత్నించిన ఆందోళనకారులను పోలీసులు అడ్డుకోవడంతో ఘర్షణ చోటుచేసుకుంది. నిరసనకారులను చెదరగొట్టేందుకు

-మిగతా 2లో



## విద్యార్థులపై పైశాచికత్వమా?

- బీజేపీ అంటే 'బ్రిటీష్ జాహిల్ పార్టీ'.. దేశానికి క్షమాపణ చెప్పాలి: కవిత
- నీట్ పేపర్ లీకేజీపై ఆందోళన చేస్తున్న విద్యార్థులపై దాడులంటూ ఆరోపణ
- ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే హక్కును కాలరాస్తున్నారని విమర్శ
- విద్యార్థుల రక్తం, లాఠీ దెబ్బలకు ఓటుతో సమాధానం చెబుతారని హెచ్చరిక
- నీట్ లీకేజీతో 25 లక్షల మంది నష్టపోయారని వ్యాఖ్య
- గిగ్ వర్కర్లు, క్యాబ్ డ్రైవర్ల సమస్యలపై ప్రభుత్వ జోక్యానికి డిమాండ్

హైదరాబాద్

బీజేపీపై తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత తీవ్ర విమర్శలు చేశారు. బీజేపీ అంటే భారతీయ జనతా పార్టీ కాదని, "బ్రిటీష్ జాహిల్ పార్టీ" అంటూ వ్యాఖ్యానించారు. ఢిల్లీలో నీట్ పరీక్ష పేపర్ లీకేజీని నిరసిస్తూ ఆందోళన చేస్తున్న విద్యార్థులపై కేంద్ర ప్రభుత్వం వ్యవహరించిన తీరు సిగ్గుచేటని ఆరోపించారు. బుధవారం విడుదల చేసిన వీడియో సందేశంలో కవిత మాట్లాడుతూ, గతంలో బ్రిటిష్ ప్రభుత్వం ఎలా అణచివేతకు పాల్పడిందో, ప్రస్తుతం బీజేపీ ప్రభుత్వం కూడా ప్రజలపై అదే విధంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. విద్యార్థులపై జరిగిన చర్యలకు కేంద్ర ప్రభుత్వం వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. సీసీటీవీ కెమెరాలు నిలిపివేసి, ఇంటర్నెట్ సేవలు నిలిపివేసి విద్యార్థులపై లాఠీచార్జి చేశారని ఆరోపించారు. ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే హక్కు ప్రతి పౌరుడికీ ఉందని పేర్కొన్నారు. విద్యార్థులపై జరిగిన చర్యలకు ప్రజలు ఓటు రూపంలో సమాధానం చెబుతారని హెచ్చరించారు.

-మిగతా 2 లో



## 10 ఏళ్లు.. 152 పేపర్ లీక్లు

ఒక్కరిపైనా చర్య లేదు... ఎవరికీ శిక్ష పడలేదు!

- 7.50 కోట్ల మంది విద్యార్థులకు నష్టం
- కేంద్రం ముందు 3 డిమాండ్లు
- ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి
- పోలీసులపై చర్య తీసుకోవాలి
- ప్రధాని క్షమాపణ చెప్పాలి
- నా పైదాడలు సమస్య కాదు... విద్యార్థుల సమస్యలే ముఖ్యం
- పార్లమెంట్లో పోరాడుతాం
- ప్రజల్లోకి బలంగా వెళ్తాం
- మీడియా సమావేశంలో రాహుల్ గాంధీ

న్యూఢిల్లీ,

ప్రధాని మోదీపై లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ విరుచుకుపడ్డారు. తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. కేంద్రం ముందు కీలక మూడు డిమాండ్లను ఉంచారు. ప్రధానంగా దేశ వ్యాప్తంగా పేపర్ లీక్‌లు, నీట్ పరీక్ష వివాదం, విద్యార్థుల నిరసనల నేపథ్యంలో రాహుల్ గాంధీ కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేస్తూ ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం ఢిల్లీలోని ఇందిరా భవన్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో విద్యా వ్యవస్థలో నెలకొన్న లోపాలు, ప్రశ్నపత్రాల లీక్‌లు, విద్యార్థులపై జరిగిన పోలీసుల లాఠీ ఛార్జ్ ఘటనలపై ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ముందు మూడు కీలక డిమాండ్లను


-మిగతా 2 లో



## జమ్మూకాశ్మీర్‌లో ఉగ్రవాదుల దాడి

- అనంతనాగ్‌లో హెడ్ కానిస్టేబుల్ ఆషిక్ హుస్సేన్ ఖురేషి మృతి
- సీసీటీవీలో నమోదైన పాయింట్‌బ్లాంక్ కాల్పుల దృశ్యాలు
- పహల్గామ్ దాడి తర్వాత కశ్మీర్‌లో తొలి ప్రధాన ఉగ్రఘటన
- దాడి బాధ్యత స్వీకరించిన లష్కరే అనుబంధ సంస్థ 'ది రెసిస్టెన్స్ ఫ్రంట్'
- ఉగ్రవాదుల కోసం భద్రతా బలగాల ముమ్మర గాలింపు..

2



## ఇరాన్‌కు ట్రైలర్ మాత్రమే చూపించాం.. త్వరలో సినిమా చూపిస్తాం

- అణు కార్యక్రమాలపై అమెరికా అధ్యక్షుడి తీవ్ర హెచ్చరిక
- నతాంజ్ అణు కేంద్రం సమీపంలోని పికాక్స్ పర్వతంపై దాడుల హెచ్చరిక
- ఇరాన్ అణు కార్యక్రమాలను పూర్తిగా ధ్వంసం చేస్తామని ప్రకటన
- ఇరాన్‌పై ఇప్పటివరకు జరిగిన దాడులు కేవలం ట్రైలర్ మాత్రమేనన్న ట్రంప్
- యురేనియం నిల్వలపై అమెరికా వద్ద సమాచారం ఉందని వెల్లడి
- యుద్ధం కొనసాగితే తీవ్ర పరిణామాలు తప్పవని హెచ్చరిక

2

## ప్రశ్నించే గొంతులను నొక్కేస్తారా?

రాహుల్ గాంధీ అరెస్ట్ కునిరసనగాకాంగ్రెస్ 'చలో లోక్ భవన్' ఉద్రిక్తం

- నెక్లెస్ రోడ్ నుంచి భారీ ర్యాలీ లోక్ భవన్ సమీపంలో అడ్డుకున్న పోలీసులు
- పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, మంత్రులు దామోదర రాజనర్సింహా, పొంగులేటి సహా పలువురి అరెస్టు
- నాంపల్లి పోలీస్ స్టేషన్ కు తరలింపు

హైదరాబాద్

దేశ రాజధాని ఢిల్లీలో తమ అగ్రనేత రాహుల్ గాంధీ అరెస్టును నిరసిస్తూ, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ టీపీసీసీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు చేపట్టిన చలో లోక్ భవన్ కార్యక్రమం తీవ్ర ఉద్రిక్తతలకు దారి తీసింది. ఈ కార్యక్రమాన్ని పోలీసులు భగ్నం చేయటంతో కాంగ్రెస్ శ్రేణులు భగ్గుమన్నాయి. ప్రశ్నించే గొంతులను నొక్కేస్తారా? అంటూ కేంద్ర ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశాయి. 'బీజేపీ సర్కారు అరాచక పాలన నశించాలి...' అంటూ నినదిస్తూ పది తలలున్న మోడీ ఫ్లెక్సీని ఈ సందర్భంగా ప్రదర్శించాయి. ఏఐసీసీ పిలుపులో భాగంగా బుధవారం హైదరాబాద్ లోని నెక్లెస్ రోడ్ నుంచి లోక్ భవన్ వరకు ర్యాలీ నిర్వహించేందుకు కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున బయలుదేరారు. వీరి ప్రదర్శన లోక్ భవన్ సమీపంలోకి రాగానే పోలీసులు బారికేడ్లతో అడ్డుకున్నారు. దీంతో పోలీసులు,

-మిగతా 2 లో



# జంతర్ మంతర్‌లో మళ్లీ టెన్షన్!

- పోలీసుల పైకి రాళ్లు.. బాటిళ్లు దాడి
-ఐదుగురు పోలీసులకు గాయాలు..
-నిరసనకారులపై టియర్‌గ్యాస్ ప్రయోగం
-భారీగా మోహరించిన ఢిల్లీ పోలీసులు, ఆర్‌ఏఎఫ్ బలగాలు



**న్యూఢిల్లీ:**
జంతర్‌మంతర్ వద్ద బుధవారం రాత్రి పొద్దుపోయాక ఢిల్లీ పోలీసు బృందంపై సీజేపీ నిరసనకారులు రాళ్లు, బాటిళ్లు విసిరడంతో ఐదుగురు పోలీసులు గాయపడ్డారు. టాల్‌స్టాయ్ మార్గ్ వద్ద ఈ ఘటన చోటు చేసుకుంది. గాయపడిన వారిలో ఇద్దరు అసిస్టెంట్ కమిషనర్లు, ఇద్దరు ఇన్స్పెక్టర్లు, ఉన్నారు. కొందరు నిరసనకారులు కత్తులు చూపించినట్లు పోలీసు వర్గాలు తెలిపాయి.జంతర్‌మంతర్ వద్ద గుడారాలు, వేదికలను పోలీసులు తొలగించిన తర్వాత నిరసనకారులుమళ్లీ సమావేశమయ్యారు. ఢిల్లీ పోలీసు, రాపిడ్ యాక్షన్ ఫోర్స్ బలగాలు భారీగా మోహరించాయి. నిరసనకారులు కన్నాట్ ప్లేస్ వైపు వెళ్లి అక్కడ కూడా రాళ్లు విసిరినట్లు సమాచారం. పోలీసులు పరిస్థితిని అదుపు చేసేందుకు బాష్పవాయు గోళాలను ప్రయోగించారు. సీజేపీ నాయకులు కూడా గుంపును చెదరగొట్టాలని ప్రయత్నించినా నిరసనకారులు వారి మాటలు వినలేదని పోలీసు వర్గాలు చెప్పారు. ఈ ఘటనలో గాయపడిన పోలీసులకు వైద్య సహాయం అందించారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారింది.

# నిరసనకారుల జోలికి రావొద్దు

- ఆత్మహత్య చేసుకున్న విద్యార్థులకు కోటి పరిహారం
- మంత్రి రాజీనామా చేయాలి
- ప్రభుత్వం హామీ ఇస్తే దీక్ష విరమిస్తా
- ఆస్పత్రి నుంచి వాంగ్చుక్ లేఖ
- 25వ రోజుకు ఆమరణ దీక్ష



న్యూఢిల్లీ:
నిరసనలో పాల్గొన్న విద్యార్థులపై ఎలాంటి చర్యలు తీసుకోవద్దని ప్రభుత్వం స్పష్టమైన హామీ ఇస్తే దీక్షను ముగిస్తానని సామాజిక కార్యకర్త సోనమ్ వాంగ్చుక్ తెలిపారు. గురుగ్రామ్, మెదాంతా హాస్పిటల్‌లో ఉన్న వాంగ్చుక్‌ను కేంద్ర మంత్రులు జేపీ నడ్డా, జితేంద్ర సింగ్ కలిశారు. దీక్ష ముగించాలని ఆయనకు విజ్ఞప్తి చేశారు. వారి విజ్ఞప్తికి బదులుగా ఆయన ఒక బహిరంగ లేఖను విడుదల చేశారు.
ఆ లేఖలో నీట్ పేపర్ లీక్ తర్వాత ఆత్మహత్య చేసుకున్న విద్యార్థుల కుటుంబాలకు తగిన పరిహారం ఇవ్వాలని, పార్లమెంట్‌లో అర్థవంతమైన చర్చ జరిపి, విద్యా మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా పరిగణించాలని ఇప్పటికే డిమాండ్ ఇచ్చినట్లు పేర్కొన్నారు. జులై 20న చలో సంసద్ మార్చ్ శాంతియుతంగా జరిగిందని తెలిపారు. అయినప్పటికీ పోలీసులు తీవ్రమైన బలప్రయోగం చేశారని ఆరోపించారు.
ఈ నిరసనలో పాల్గొన్న విద్యార్థులు, యువకులపై ఎలాంటి చట్టపరమైన చర్యలు లేదా వేధింపులు ఉండవనే స్పష్టమైన హామీ కావాలని కోరారు. బాధ్యతాయుతమైన విద్యావ్యవస్థ కోసం గళం విప్పడమే వారు చేసిన ఏకైక తప్పు అని లేఖలో పేర్కొన్నారు. అలాంటి హామీ ఇస్తే తన దీక్షను వెంటనే ముగించి లక్షలాది యువత ఆకాంక్షను ప్రభుత్వానికి విన్నవిస్తానని చెప్పారు. అయితే అలాంటి భరోసా లేకపోతే దీక్షను కొనసాగించాల్సి వస్తుందని హెచ్చరించారు.
ఇక ముందు అత్యధిక పోలీసు బలప్రయోగం జరగకూడదని కూడా ఆయన కోరారు. ఈ ఉద్యమం జూన్ 6 నుంచి జంతర్ మంతర్ వద్ద కాంగ్రెస్ జనతా పార్టీ స్థాపకుడు అభిజీత్ దీప్తే నేతృత్వంలో ప్రారంభమైంది. జూన్ 28 నుంచి సోనమ్ వాంగ్చుక్ ఆమరణ నిరాహార దీక్ష చేపట్టారు. విద్యామంత్రి రాజీనామా, ఆత్మహత్యలకు గురైన వారి కుటుంబాలకు ఒక్కొక్కరికి ఒక కోటి రూపాయల పరిహారం కోరుతున్నారు. బుధవారంతో వాంగ్చుక్ దీక్ష 25వ రోజుకు చేరుకుంది.

# మా సమయాన్ని వృథా చేయొద్దు'..

(మొదటి తరువాయి)



పోలీసులు లాఠీఛార్జ్ చేయడంతో పాటు బాష్పవాయు గోళాలను ప్రయోగించారు. ఈ ఘటనలో పలువురు విద్యార్థులు, భద్రతా సిబ్బంది గాయపడినట్లు సమాచారం. అయితే నిరసనకారులు హింసాత్మకంగా వ్యవహరించారని ఢిల్లీ పోలీసులు ఆరోపించారు. ఇదే అంశంపై దాఖలైన పిటిషన్‌ను ఢిల్లీ హైకోర్టు కూడా అత్యవసరంగా విచారించేందుకు నిరాకరించింది. తాజాగా సుప్రీంకోర్టు కూడా ఇదే వైఖరి తీసుకోవడంతో పిటిషనర్లు సాధారణ విచారణ ప్రక్రియ కోసం వేచి చూడాల్సిన పరిస్థితి ఏర్పడింది.

# విద్యార్థులపై పైశాచికత్వమా?

(మొదటి తరువాయి)



నీట్ పేపర్ లీకేజీ కారణంగా లక్షలాది మంది విద్యార్థులు నష్టపోయారని, పలువురు విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడ్డారని కవిత పేర్కొన్నారు. బాధిత కుటుంబాలను కేంద్ర ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల ఆందోళనకు మద్దతుగా నిరాహార దీక్ష చేస్తున్న సోనమ్ వాంగ్ చుక్ ఆరోగ్య పరిస్థితిపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని కోరారు.

**గిగ్ వర్కర్ల సమస్యలపై ప్రభుత్వానికి సూచన**

గిగ్ వర్కర్లు, క్యాబ్ డ్రైవర్ల సమస్యలపై కూడా కవిత స్పందించారు. అగ్రిగేటర్ సంస్థలు వారికి సరైన ఆదాయం కల్పించడం లేదని ఆరోపించారు. ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని అగ్రిగేటర్ సంస్థలతో చర్చలు జరిపి గిగ్ వర్కర్లు, డ్రైవర్లకు న్యాయం చేయాలని కోరారు.

# మోడీ క్షమాపణ చెప్పాలి

(మొదటి తరువాయి)

ప్రశ్నార్థకంగా మార్చిందని ఆరోపించారు. బీజేపీ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ప్రశ్నాపత్రాలను అమ్ముకుని బీజేపీ నాయకులు విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నారని అన్నారు. కేంద్ర మంత్రి రాజీనామా చేయాలని ఢిల్లీలోని జంతర్ మంతర్ వేదికగా విద్యార్థులు చేపట్టిన నిరసనకు రాజకీయాలకు అతీతంగా ఆయా పార్టీలు మద్దతు తెలిపాయన్నారు. ధర్మేంద్ర ప్రధాన్‌ను క్యాబినెట్ నుంచి బర్తరఫ్ చేసి, నీట్ పేపర్ లీక్ చేసిన బాధ్యులను జైల్లో పెట్టాల్సింది పోయి.. విద్యార్థులపై పాశవికంగా దాడి జరుపుతారా అని ప్రశ్నించారు. విద్యార్థినులపై దుర్మారంగా దాడి చేయడమే కాకుండా.. విద్యార్థుల తలలు పగులగొట్టారని తెలిపారు. దీనికి వ్యతిరేకంగా విద్యార్థులకు మద్దతుగా రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ ప్రధాని ఇంటి ఎదుట శాంతియుతంగా నిరసన తెలిపితే వారిపై పాశవికంగా వ్యవహరించడం సరైంది కాదన్నారు. ఈ దాడిలో రాహుల్ గాంధీ రక్తం నేలకు చిందిందని, దేశం కోసం రక్తం చిందించడం గాంధీ కుటుంబానికి కొత్త కాదని గుర్తు చేశారు. ఆంగ్లేయులతో పోరాడి తరిమికొట్టిన



చరిత్ర కాంగ్రెస్ పార్టీదన్నారు.
దేశాన్ని దోచుకుంటున్న నరేంద్ర, ధర్మేంద్ర
ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రదాన్ ఇద్దరూ కలిసి దేశాన్ని దోచుకుంటున్నారని సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు. బీజేపీ అంటే బ్రిటిష్ జనతా పార్టీ అని అన్నారు. తెలంగాణలో బీఆర్ఎస్ అధికారంలో ఉన్న సమయంలో 2019లో ఇంటర్ ఫలితాల్లో కేటీఆర్ బినామీ సంస్థ గ్లోబరీనా అవకతవకలకు పాల్పడిందని గుర్తు చేశారు. ఆ సంస్థ 27 మంది విద్యార్థుల ప్రాణాలు బలిగొందని తెలిపారు. అనుభవం, అర్హత లేకపోయినా రాజకీయ ఒత్తిళ్లతో ఆనాడు కేటీఆర్ తన బినామీ సంస్థ గ్లోబరీనాకు ప్రాజెక్టును అప్పగించారన్నారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తెలంగాణలో పప్పులు ఉడకవని గ్లోబరీనా సంస్థ కోఎంప్ట్ ఎడ్యుటెక్‌గా పేరు మార్చుకుని గ్లోబరీనా సంస్థ కేంద్రం వద్దకు వెళ్లిందన్నారు. ఢిల్లీ బీజేపీ నేతలతో మాట్లాడుకుని వాళ్లకు కేటీఆర్ కాంట్రాక్టు ఇప్పించారని తెలిపారు. దీంతో నీట్ పరీక్ష నిర్వహించడంతో అవకతవకలకు పాల్పడొచ్చన ధైర్యం వాళ్లకు వచ్చిందన్నారు. బీజేపీ దేశాన్ని దోచుకుంటుంటే కాంగ్రెస్ పార్టీ చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. విద్యార్థులు, యువత పక్షాన నిలిచి.. మోడీపై పోరాటానికి సిద్ధంగా ఉందన్నారు. అందరం కలిసి పోరాడి మోడీని గద్దె దించి రాహుల్ గాంధీని ప్రధానిని చేసుకుందామని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు రామ్మోహన్ రెడ్డి, మనోహర్ రెడ్డి, వివిధ కార్పొరేషన్ల చైర్మెన్లు, నియోజకవర్గ ముఖ్య నాయకులు, కాంగ్రెస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జమ్ముూకాశ్మీర్‌లో ఉగ్రవాదుల ఘాతుకం

-అనంతనాగ్‌లో హెడ్ కానిస్టేబుల్ ఆషిక్ హుస్సేన్ ఖురేషీ మృతి
-సీసీటీవీలో నమోదైన పాయింట్‌బ్లాంక్ కాల్పుల దృశ్యాలు
-పహల్గామ్ దాడి తర్వాత కశ్మీర్‌లో తొలి ప్రధాన ఉగ్రఘటన
-దాడి బాధ్యత స్వీకరించిన లష్కరే అనుబంధ సంస్థ 'ది రెసిస్టెన్స్ ఫ్రంట్'
-ఉగ్రవాదుల కోసం భద్రతా బలగాల ముమ్మర గాలింపు..



అనంతనాగ్:
జమ్మూ కాశ్మీర్, అనంతనాగ్, లాల్‌చౌక్‌లో ఉగ్రవాదులు పోలీసు బృందంపై కాల్పులు జరిపిన ఘాతుకంలో ఒక పోలీసు అధికారి మరణించారు. బుధవారం మధ్యాహ్నం 12.30 గంటల ప్రాంతంలో ఈ ఘటన జరిగింది. ఈ దాడి జరిగినప్పుడు హెడ్ కానిస్టేబుల్ ఆషిక్ హుస్సేన్ ఖురేషీ(35) అమర్‌నాథ్ యాత్ర భద్రతకు సంబంధించిన విధుల్లో ఉన్నారు. రద్దీగా ఉండే మార్కెట్ ప్రాంతంలో సీసీటీవీ కెమెరాలు రికార్డు చేసిన ఫుటేజీలో ఖురేషీపై ఒక ఉగ్రవాది పాయింట్ బ్లాంక్ రేంజ్‌లో కాల్పులు జరిపిన దృశ్యాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. దాడి జరిగిన వెంటనే ఖురేషీని అనంతనాగ్ గవర్నమెంట్ మెడికల్ కాలేజీ ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యులు ఆయన చనిపోయినట్లు ప్రకటించారు. ఈ దాడి జమ్మూ కాశ్మీర్‌లో గత సంవత్సరం పహల్గామ్ దాడి తర్వాత జరిగిన మొదటి ప్రధాన ఉగ్రవాద సంఘటనగా నిలిచింది. ఈ దాడికి తాను బాధ్యత వహిస్తున్నట్లు లష్కరే తొయిబా సంస్థకు సంబంధించిన ది రెసిస్టెన్స్ ఫ్రంట్ అనే సంస్థ సోషల్ మీడియాలో ప్రకటించింది. ప్రత్యక్షసాక్షుల ప్రకారం ఉగ్రవాది అసాల్ట్ రైఫిల్‌తో కాల్పులు జరిపాడు. కాల్పుల్లో సమీపంలోని ఒక షాపు కూడా దెబ్బతిన్నట్లు తెలిసింది. ఘటనాస్థలాన్ని భద్రతా దళాలు తమ అధీనంలోకి తీసుకున్నాయి. ఉగ్రవాదులను వెతికే కార్యక్రమాలు ప్రారంభించాయి. కొందరిని విచారణ కోసం అదుపులోకి తీసుకున్నారు. అమర్‌నాథ్ యాత్రకు సంబంధించి భారీ సెక్యూరిటీ ఏర్పాట్లు ఉన్నప్పటికీ ఈ దాడి జరిగింది. వాతావరణం అనుకూలించని కారణంగా నాలుగు రోజులుగా యాత్ర నిలిచిపోయింది.


# ప్రశ్నించే గొంతులను నొక్కేస్తారా?

(మొదటి తరువాయి)

కాంగ్రెస్ శ్రేణులకు మధ్య తీవ్ర వాదోపవాదాలు, తోపులాట చోటు చేసుకున్నాయి. ఖైరతాబాద్ నుంచి లోక్ భవన్ రోడ్డు వైపు వచ్చే ట్రాఫిక్ ను దాదాపు గంటపాటు నిలిపేశారు. కాంగ్రెస్ రాష్ట్ర స్థాయి నాయకులను ముందుగానే అదుపులోకి తీసుకున్న పోలీసులు వారిని అక్కడి నుంచి తరలించారు. అనంతరం మిగిలిన వారిని అరెస్ట్ చేసేందుకు ప్రయత్నించగా వారు అక్కడే బైఠాయించారు. ఈ గందరగోళం మధ్యనే టీపీసీసీ అధ్యక్షులు మహేశ్ కుమార్ గౌడ్, మంత్రులు దామోదర రాజనర్సింహ, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్, ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, ఖైరతాబాద్ డీసీసీ అధ్యక్షులు రోహన్ రెడ్డి, టీపీసీసీ అధికార ప్రతినిధి కృష్ణతేజ తోపాటు నాయకులు, కార్యకర్తలను పోలీసులు అరెస్టు చేసి, నాంపల్లి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ప్రశ్నలకు సమాధానం చెప్పలేకే : ?టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ నీట్ ప్రశ్నాపత్రాల లీకేజీ వ్యవహారంపై ప్రతిపక్షాల ప్రశ్నలకు కేంద్రంలో బీజేపీ సర్కార్ సమాధానం చెప్పలేకనే అరెస్టు చేయిస్తున్నదని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ అవలంబిస్తున్న చర్యలు దాని నియంతృత్వ ధోరణికి, నిరంకుశత్వానికి పరాకాష్ట అని విమర్శించారు. నీట్ పేపర్ లీకేజీల వ్యవహారంపై పార్లమెంట్‌లో సమగ్రంగా చర్చించాలని డిమాండ్ చేశారు. ఈ వ్యవహారంలో జరిగిన అవినీతిపై విచారణ జరిపించాలని కోరుతూ ప్రధాని మోడీ ఇంటి ముందు ప్రతిపక్ష నేతలు ప్రజాస్వామ్యబద్ధంగా ధర్నా చేపట్టారని అన్నారు. దీనికి భయపడిన బీజేపీ ప్రభుత్వం తోక ముడిచి అరెస్టులకు పాల్పడిందని ఎద్దేవా చేశారు. ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని తుంగలో తొక్కిన ఆ పార్టీ... పోలీసులతో రాజ్యాన్ని నడిపిస్తామంటే భారతదేశంలో సాధ్యం కాదని తేల్చిచెప్పారు. దేశ భవిష్యత్తు కోసం, విద్యార్థుల పక్షాన పోరాడుతున్న రాహుల్ గాంధీని అరెస్ట్ చేసినంత మాత్రాన ఆయన నోరు మూయించలేరని హెచ్చరించారు. అంతిమ విజయం సాధించే వరకు రాహుల్‌తోపాటు ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, కాంగ్రెస్ పార్టీ అగ్రనేత ప్రియాంక గాంధీ విశ్రమించబోరని హెచ్చరించారు. ?దాడులతో ఉద్యమాన్ని ఆపలేరు : ?మంత్రి దామోదర రాజనర్సింహ దేశంలో వరుసగా జరుగుతున్న పేపర్ లీకేజీలు కేంద్ర ప్రభుత్వ వ్యవహార శైలితోపాటు పరీక్షల నిర్వహణపై అనేక అనుమానాలు కలిగిస్తున్నాయని మంత్రి దామోదర రాజనర్సింహ వ్యాఖ్యానించారు. దాడులతో ప్రశ్నించే వారిని, ఉద్యమాలను ఆపలేరని ఆయన హెచ్చరించారు. ప్రజాస్వామ్యంలో విభేదించే స్వరాలను బలప్రయోగంతో అణచివేయడం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని స్పష్టం చేశారు. వారికి మద్దతు తెలిపిన నాయకులను అరెస్ట్ చేయడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదని హితవు పలికారు. పరీక్షల నిర్వహణలో సాంకేతిక, పరిపాలనా సంస్కరణలు తీసుకువచ్చి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా శాశ్వత చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

# ఇరాన్‌కు ట్రైలర్ మాత్రమే చూపించాం.. త్వరలో సినిమా చూపిస్తాం

అణు కార్యక్రమాలపై అమెరికా అధ్యక్షుడి తీవ్ర హెచ్చరిక
నతాంజ్ అణు కేంద్రం సమీపంలోని పికాక్స్ పర్వతంపై దాడుల హెచ్చరిక
ఇరాన్ అణు కార్యక్రమాలను పూర్తిగా ధ్వంసం చేస్తామని ప్రకటన
ఇరాన్‌పై ఇప్పటివరకు జరిగిన దాడులు కేవలం ట్రైలర్ మాత్రమేనన్న ట్రంప్
యురేనియం నిల్వలపై అమెరికా వద్ద సమాచారం ఉందని వెల్లడి
యుద్ధం కొనసాగితే తీవ్ర పరిణామాలు తప్పవని హెచ్చరిక



వాషింగ్టన్
అమెరికా-ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు మరింత పెరుగుతున్నాయి. ఇరాన్‌పై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఇప్పట్లో ఇరాన్‌ను వదిలే ప్రసక్తే లేదని, ఆ దేశ అణు కార్యక్రమాలను అడ్డుకునేందుకు కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నతాంజ్ అణు కేంద్రం సమీపంలోని పికాక్స్ పర్వతం కింద ఉన్న రహస్య భూగర్భ ప్రాంతాల్లో ఇరాన్ అణు కార్యకలాపాలను పునఃప్రారంభించే ప్రయత్నాలు చేస్తోందని ట్రంప్ ఆరోపించారు. వాటిని పూర్తిగా ధ్వంసం చేస్తామని పేర్కొన్నారు. ఇరాన్‌పై ఇప్పటివరకు జరిగిన దాడులు కేవలం "ట్రైలర్ మాత్రమే" అని, త్వరలో అసలు పరిణామాలు చూస్తారని ట్రంప్ వ్యాఖ్యానించారు. ఇరాన్ వద్ద పెద్ద మొత్తంలో శుద్ధి చేసిన యురేనియం నిల్వలు ఉన్నాయని, వాటికి సంబంధించిన ఆధారాలు అమెరికా వద్ద ఉన్నాయని తెలిపారు. ఇరాన్ అణు కార్యక్రమాన్ని నిలిపివేసేందుకు అవసరమైతే సైనిక చర్యలు చేపడతామని ట్రంప్ స్పష్టం చేశారు. యుద్ధ పరిస్థితులు కొనసాగితే ఇరాన్ తీవ్ర నష్టాన్ని ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు.

# 10 ఏళ్లు.. 152 పేపర్ లీక్లు



(మొదటి తరువాయి)

ఉంచడంతో పాటు వాటిని పరిష్కరించే వరకు వెనక్కి తగ్గబోమని వెల్లడించారు. ఒకప్పుడు ప్రపంచంలోనే అత్యుత్తమమైనదిగా పేరుగాంచిన మన విద్యా వ్యవస్థ నేడు అక్రమాలకు నిలయంగా మారిందని ధ్వజమెత్తారు. శాంతియుతంగా నిరసన తెలుపుతున్న వారిపై లాఠీఛార్జ్ చేయడం దారుణమన్నారు.
పారదర్శకమైన విద్యా వ్యవస్థ కావాలని, డిమాండ్లు పరిష్కరించాలని మాత్రమే యువత కోరుతోందని తెలిపారు. 10 ఏళ్ల కాలంలో 152 పరీక్షల పత్రాలు లీక్ అయ్యాయని, 7.50 కోట్ల మంది విద్యార్థులు నష్టపోయారని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యార్థులు ఎంత నష్టపోయినా, ఈ ప్రభుత్వం లెక్కచేసే స్థితిలో లేదని మండిపడ్డారు. మోదీ ప్రభుత్వ హయాంలో భారత విద్యా వ్యవస్థ పూర్తిగా ధ్వంసమై, అవినీతిమయంగా మారిం దని ఆరోపించారు. గడచిన 10 ఏళ్లలో సగటున నెలకు ఒక పేపర్ లీక్ అవుతున్నా ఇప్పటివరకు ఒక్కరిపై కూడా శిక్ష పడకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి అద్దం పడుతోందని విమర్శించారు. ఈ సందర్భంగా దేశంలో దాదాపు 7.5 కోట్ల మంది విద్యార్థులు, వారి కుటుంబాల భవిష్యత్తును ప్రశ్నార్థ కం గా మార్చారని అన్నారు. విద్యా వ్యవస్థను సంస్కరించ డానికి, నష్టపోయిన అభ్యర్థులకు న్యాయం చేయడానికి మూడు స్పష్టమైన, ప్రధాన డిమాండ్లను కేంద్ర ప్రభుత్వం పెట్టారు.
ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి.
విద్యావ్యవస్థలోని అస్తవ్యస్తతకు, వరుస పేపర్ లీకేజీలకు కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధానే ముఖ్యమైన బాధ్యుడని రాహుల్ గాంధీ ఆరోపించారు. ఆయనను అత్యంత అసమర్థుడు, అవినీతిపరుడుగా అభివర్ణిస్తూ, ఈ సంక్షోభానికి కారణం అయిన ఆయనను కేంద్ర కేబినెట్ నుంచి తక్షణమే తొలగించాలని డిమాండ్ చేశారు.
పోలీసులపై కఠిన చర్యలు తీసుకోవాలి
శాంతియుతంగా తమ భవిష్యత్తు కోసం నిరసన తెలుపుతున్న విద్యార్థులపై ఢిల్లీ పోలీసులు విచక్షణా రహితంగా విరుచుకుపడటాన్ని రాహుల్ గాంధీ తీవ్రంగా ఖండించారు. అందులోనూ ఆందోళనకారులపై దాడికి పాల్పడిన పోలీసు అధికారులపై వెంటనే చర్యలు తీసుకోవాలని, విద్యార్థులను అణచివేసే చర్యలకు నిరసనగా ప్రధాని నరేంద్ర మోదీ స్వయంగా విద్యా ర్థి లోకానికి బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.
విద్యా వ్యవస్థ పునర్ నిర్మాణం చేయాలి.
దేశంలో కేవలం ధనవంతులకే చదువు దక్కేలా విద్యా వ్యవస్థ వ్యాపారంగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. నీట్ కోచింగ్ కోసమే దేశంలో ఏటా రూ. 1.32 లక్షల కోట్లు ఖర్చవుతోందని, ఇది దేశ మొత్తం విద్యా బడ్జెట్ కు దాదాపు సమానంగా ఉందని గణాంకాలతో సహా వివరించారు. పేద, మధ్యతరగతి విద్యార్థులను దూరం చేసేలా మారిన ఈ ఎడ్యుకేషనల్ మాఫియా ఆధారిత కోచింగ్‌ల వ్యవస్థను రద్దు చేసి, సమగ్ర సంస్కరణలు చేపట్టాలని కోరారు.

## ఈ20 పెట్రోల్‌తో ఇంజిన్‌లకు ఎలాంటి నష్టం లేదు..




**న్యూఢిల్లీ 22 జూలై (జర్నలిస్ట్ డైరీ) :**
ఈ20 పెట్రోల్ వాడటంవల్ల వాహనాల ఇంజిన్‌లు దెబ్బతింటాయన్న ప్రచారంలో ఎలాంటి నిజం లేదని కేంద్ర ప్రభుత్వం స్పష్టంచేసింది. అయితే ఈ10 పెట్రోల్ కు అనుగుణంగా రూపొందించిన కొన్ని పాత వాహనాల్లో మైలేజీ 3-5 శాతం వరకు తగ్గే అవకాశం ఉందని కేంద్రం రాజ్యసభ కు తెలియజేసింది. మైలేజీపై ఇథనాల్ శాతంతోపాటు డ్రైవింగ్ తీరు, వాహనం నిర్వహణ, టైర్లలో గాలి ఒత్తిడి, వీల్ అలైన్‌మెంట్, ఏసీ వినియోగం వంటి అనేక అంశాలు ప్రభావం చూపుతాయని కేంద్రం పేర్కొన్నది. అదే సమయంలో ఈ20 పెట్రోల్‌తో అధిక ఆక్టేన్ విలువ, మెరుగైన దహన సామర్థ్యం, ఇంజిన్‌లో నాకింగ్ తగ్గడం, వాహనం సాఫీగా పికప్ తీసుకోవడం వంటి ప్రయోజనాలు కూడా ఉంటాయని వెల్లడించింది. ఇటీవల కేంద్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ కూడా ఈ20 పెట్రోల్‌పై వస్తున్న విమర్శలను ఖండించారు. ఈ20 పెట్రోల్ వల్ల ఏ ఒక్క కారు దెబ్బతిన్నట్లు ఆధారాలు లేవని, ఇలాంటి ఆరోపణలు తప్పుడు ప్రచారంలో భాగమేనని ఆయన తేల్చిచెప్పారు.

## ఆందోళనకారులపై చర్యలు తీసుకోబోం అంటేనే దీక్ష విరమిస్తా..

**-కేంద్రానికి సోనమ్ ప్రతిపాదన**



**న్యూఢిల్లీ 22 జూలై (జర్నలిస్ట్ డైరీ) :**
పర్యావరణవేత్త, ఉద్యమకారుడు సోనమ్ వాంగ్‌చుక్ ఢిల్లీలో ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం ఆస్పత్రిలో ఉన్న ఆయన అక్కడే నిరాహార దీక్ష కొనసాగిస్తున్నారు. ఆయన దీక్ష విరమించాలని ఆయన అనుచరులు కోరుతున్నారు. ప్రభుత్వం కూడా దీక్ష విరమింపజేసేందుకు ప్రయత్నిస్తోంది. కేంద్ర మంత్రులు సోనమ్ వాంగ్‌చుక్‌ను ఆస్పత్రిలో కలిశారు. దీక్ష విరమించాలని కోరారు. ఈ నేపథ్యంలో తన నిరాహార దీక్ష విరమణపై సోనమ్ కీలక ప్రకటన చేశారు. సీజేపీ ఆందోళనకారులు, యువతపై ఎలాంటి చట్టపరమైన చర్యలు తీసుకోబోమని కేంద్రం హామీ ఇస్తే తాను దీక్ష విరమించేందుకు సిద్ధమని ప్రకటించారు. ఈ మేరకు కేంద్ర మంత్రులు జేపీ నడ్డా, జితేంద్ర సింగ్‌లకు లేఖ రాశారు. ఈ విషయంలో స్పష్టమైన హామీ ఇవ్వాలని ఆయన కోరారు. ఇదే సమయంలో తనను కలిసిన మంత్రులకు కృతజ్ఞతలు తెలిపారు. తన డిమాండ్ల విషయంలో కేంద్ర మంత్రులు సానుకూలంగా స్పందించినట్లు సోనమ్ తెలిపారు. పార్లమెంట్‌లో నీట్ పేపర్ లీక్ అంశంపై చర్చించేందుకు మంత్రులు అంగీకరించినట్లు, జవాబుదారీగా ఉండనున్నట్లు మంత్రులు హామీ ఇచ్చినట్లు చెప్పారుధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా అంశాన్ని పరిశీలిస్తామని కూడా తెలిపినట్లు చెప్పారు. అలాగే, ఇకపై ఆందోళనకారులపై పోలీసు బలగాల్ని ఉపయోగించబోరని భావిస్తున్నట్లు తెలిపారు. ఈ మేరకు తన సోషల్ మీడియా వేదికగా స్పందించారు. మరోవైపు వాంగ్‌చుక్‌ను కలిసేందుకు ఎంపీలు బయల్దేరగా వారిని పోలీసులు అడ్డుకున్నారు. దీంతో 50 మంది ప్రతిపక్ష ఎంపీల సంతకాలతో కూడిన ఒక లేఖను వాంగ్‌చుక్ సతీమణి గీతాంజలికి అందించారు.

## ఢిల్లీలో సీజేపీ నిరసన.. 16 మెట్రోస్టేషన్‌లు తాత్కాలికంగా మూసివేత..!



**న్యూఢిల్లీ 22 జూలై (జర్నలిస్ట్ డైరీ) :**
భద్రతా కారణాల దృష్ట్యా ఢిల్లీలోని 16 మెట్రో స్టేషన్ల ను తాత్కాలికంగా మూసివేశారు. బుధవారం ఉదయం ఢిల్లీ మెట్రో రైల్ కార్పొరేషన్ ఈ విషయాన్ని ఎక్స్ వేదికగా వెల్లడించింది. కీలక మార్గాలైన రాజీవ్ చౌక్, సెంట్రల్ సెక్రటేరియట్, మండీ హౌస్, ఐటీవో, ఖాన్ మార్కెట్‌తోపాటు లోక్ కల్యాణ్ మార్గ్, పటేల్ చౌక్, రామకృష్ణ ఆశ్రమ్ మార్గ్, బరాఖంబా రోడ్, సుప్రీంకోర్టు, సేవా తీర్థ్, జన్‌పథ్, ఢిల్లీ గేట్, ఇంద్రప్రస్థ, జోర్ బాగ్, శివాజీ స్టేడియం స్టేషన్లను తదుపరి ఆదేశాలు వచ్చే వరకు మూసివేయనున్నట్లు తెలిపింది. అయితే రాజీవ్ చౌక్, మండీ హౌస్, సెంట్రల్ సెక్రటేరియట్ స్టేషన్లలో ఇంటర్‌ఛేంజ్ సౌకర్యం మాత్రం కొనసాగుతుందని స్పష్టంచేసింది. ఢిల్లీలో కాక్రోచ్ జనతా పార్టీ నిరసనల నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. జూలై 20న పార్లమెంట్ మార్చ్ సమయంలోనూ పలు మెట్రో స్టేషన్లను మూసివేశారు. మెట్రో నడవకపోవడంతో ప్రయాణికులు తీవ్ర

# ఈ నగరాల్లోనే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు ఎక్కువ..

**నాన్ మెట్రో నగరాల జాబితా విడుదల చేసిన లింక్డ్ఇన్**

**న్యూఢిల్లీ 22 జూలై (జర్నలిస్ట్ డైరీ) :**
ఉద్యోగ, ఉపాధి అవకాశాలు అనగానే మెట్రో సిటీలే గుర్తొస్తాయి. కానీ, నాన్ మెట్రో సిటీలలో కూడా ఇటీవలి కాలంలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగవుతున్నాయి. ప్రతిభకు తగ్గ అవకాశాలు దక్కుతున్నాయి. ఈ విషయాన్ని ప్రొఫెషనల్ నెట్‌వర్కింగ్ ప్లాట్‌ఫామ్ లింక్డ్ఇన్ వెల్లడించింది. ఈ ఏడాదికి సంబంధించి దేశంలో ఎక్కువ ఉపాధి అవకాశాలు కల్పిస్తున్న టాప్-10 నాన్ మెట్రో నగరాల జాబితాను లింక్డ్ఇన్ తాజాగా విడుదల చేసింది. ఈ నగరాల్లో ఉపాధి, ఉద్యోగ అవకాశాలు వేగంగా పెరుగుతున్నట్లు, కార్పొరేట్ పెట్టుబడులు కూడా పెరిగినట్లు సంస్థ తెలిపింది. సిటీస్ అండ్ ద రైజ్ పేరుతో ఈ జాబితాను విడుదల చేసింది. ఈ




జాబితాలో విశాఖపట్నం మొదటి స్థానంలో నిలిచింది. దేశంలో అత్యధిక ఉపాధి అవకాశాలు కల్పిస్తున్న టాప్ నాన్ మెట్రో సిటీగా విశాఖపట్నం నిలిచింది. టైర్-1 సిటీలుగా పిలిచే బెంగళూరు, ముంబై, ఢిల్లీ ఎన్సీఆర్ వంటి నగరాల తర్వాత విశాఖలోనే ఉపాధి అవకాశాలు మెరుగ్గా ఉన్నట్లు ఈ నివేదిక వెల్లడించింది. విశాఖ తర్వాత వరుసగా రాంచీ, విజయవాడ, నాసిక్, రాయ్‌పూర్, రాజ్‌కోట్, గ్వాలియర్, ఆగ్రా, జమ్మూ, వారణాసి నిలిచాయి. ఆయా నగరాల్లో నిర్మాణాలు, మౌలిక వసతులు మెరుగవ్వడం, పోటీతో కూడిన నిర్వహణ ఖర్చులు, టెక్, ఫార్మా కంపెనీలు, ఫైనాన్సియల్ సర్వీసెస్ సంస్థలు భారీగా ఉద్యోగాలు కల్పించడం వంటివి టైర్-2 సిటీల ఎదుగుదలకు కారణాలని లింక్డ్ఇన్ నివేదిక చెబుతోంది. డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్స్, మిరాకిల్ సాఫ్ట్‌వేర్ సిస్టమ్స్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ వంటి సంస్థలు భారీగా ఉద్యోగాలు కల్పిస్తున్నాయి. టైర్-2, టైర్-3 నగరాల్లో వ్యాపార వృద్ధి. ఇంజనీరింగ్, సేల్స్, ఆపరేషనల్ రోల్స్ వంటి అవకాశాలు ఎక్కువగా లభిస్తున్నాయి. తీర ప్రాంతాలైన విశాఖపట్నంతోపాటు విజయవాడ, వారణాసి, నాసిక్ వంటి పట్టణాల్లో కూడా వేగంగా ఉద్యోగ అవకాశాలు పెరుగుతున్నాయి. భారతీయ నిపుణులు కూడా కొత్త ఉద్యోగ అవకాశాల కోసం ఎదురు చూస్తున్నారు. ఇదే సమయంలో సొంత ప్రాంతాన్ని విడిచి, ఇతర ప్రాంతాలకు వెళ్లడానికంటే స్థానికంగా ఉండి పని చేసుకోవడానికే ఆసక్తి చూపుతున్నారని నివేదిక చెబుతోంది.

# హార్ముజ్ జలసంధిలో నౌకలపై దాడి చేస్తే ఇరాన్ బ్రిడ్జిలు, పవర్ ప్లాంట్లు పేల్చేస్తాం..

**న్యూఢిల్లీ 22 జూలై (జర్నలిస్ట్ డైరీ) :**
అమెరికా-ఇరాన్ యుద్ధం కొనసాగుతున్న వేళ ఇరాన్‌కు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ గట్టి వార్నింగ్ ఇచ్చారు. హార్ముజ్ జలసంధి నుంచి వెళ్లే ఏ నౌకపైన అయినా ఇరాన్ దాడికి దిగితే.. ఇరాన్‌లోని బ్రిడ్జిలు, పవర్ ప్లాంట్లను పేల్చేస్తామని హెచ్చరించారు. అందులోనూ ఇరాన్ రాజధాని టెహ్రాన్ నగరాన్ని లక్ష్యంగా చేసుకుంటామని చెప్పారు. ఈ మేరకు తన సోషల్ మీడియా ఖాతా ద్వారా బుధవారం ప్రకటన చేశారు. ఇరాన్ ఎలాంటి క్షిపణి, డ్రోన్, రాకెట్ దాడికి దిగినా.. ఎలాంటి ఆయుధాలు ప్రయోగించినా అమెరికా భారీ దాడి చేస్తుందని హెచ్చరించారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఇరాన్‌తో చర్చలు జరిపేందుకు



వారితో పెద్దగా సంబంధాలు లేవని ట్రంప్ తెలిపారు. అయితే, చాలా తక్కువ స్థాయిలో చర్చలు జరుగుతున్నాయన్నారు. ఇరాన్ వైఖరిపై అమెరికా రక్షణశాఖ సెక్రెటరీ, జాతీయ భద్రతా సలహాదారు మార్కో రూబియో స్పందించారు. ఇరాన్‌కు చిత్తశుద్ధి లేదని, ఇచ్చిన హామీలకు కట్టుబడి ఉండటంలో విఫలమైందని విమర్శించారు. మరోవైపు ఇరాన్, అమెరికా మధ్య యుద్ధం కొనసాగుతోంది. ఇరాన్‌పై మంగళవారం, 11వ రోజు వరుసగా అమెరికా దాడి చేసింది. బుషర్ న్యూక్లియర్ పవర్ ప్లాంట్, లారక్ ఐలాండ్, హార్ముజ్ జలసంధి, తాబ్రిజ్, చాబహార్‌లపై అమెరికా దాడులకు దిగింది. ఇరాన్ కూడా ఇతర దేశాల్లోని అమెరికా సైనిక స్థావరాలపై దాడులు చేస్తోంది. జోర్డాన్, బహ్రెయిన్‌లోని సైనిక స్థావరాలపై దాడి చేసింది. ప్రస్తుతం అమెరికా, ఇరాన్ యుద్ధం కారణంగా చమురు ధరలు వరుసగా పెరుగుతున్నాయి.

## ఇరాన్ యుద్ధానికి అమెరికా ఖర్చు 37.5 బిలియన్ డాలర్లు




**న్యూఢిల్లీ 22 జూలై (జర్నలిస్ట్ డైరీ) :**
ఇరాన్‌తో యుద్ధానికి ఇప్పటివరకు అమెరికా 37.5 బిలియన్ డాలర్లు (సుమారు రూ.3.62 లక్షల కోట్లు) ఖర్చు చేసినట్లు అమెరికా రక్షణ శాఖ కార్యదర్శి పీట్ హెగ్సెత్ తెలిపారు. మే నెలలో ఈ వ్యయం 29 బిలియన్ డాలర్లుగా అంచనా వేయగా, ప్రస్తుతం అది గణనీయంగా పెరిగిందని సెనెట్ కేటాయింపుల కమిటీ సమావేశంలో వెల్లడించారు. యుద్ధ ఖర్చుల కోసం పెంటగాన్‌కు అదనంగా 67 బిలియన్ డాలర్ల నిధులు అవసరమని కోరారు. అయితే ఇప్పటికే 75 బిలియన్ డాలర్ల ఖర్చు చేయని నిధులు ఉండగా కొత్తగా నిధులు ఎందుకు కోరుతున్నారని డెమోక్రాట్ సభ్యులు ప్రశ్నించారు. హార్ముజ్ జలసంధి, ట్రంప్ ప్రభుత్వ యుద్ధ వ్యూహంపై సభ్యులు లేవనెత్తిన ప్రశ్నలకు హెగ్సెత్ స్పష్టమైన సమాధానం ఇవ్వకపోవడంతో సమావేశంలో చర్చ తీవ్రంగా సాగింది.

## 'రాజకీయ సాధనాలుగా విద్యార్థులు'..

**-ప్రతిపక్షాలపై రాజ్‌నాథ్‌సింగ్ ఫైర్**



**న్యూఢిల్లీ 22 జూలై (జర్నలిస్ట్ డైరీ) :**
నీట్-యూజీ 2026 ప్రశ్నపత్రం లీకేజీ వ్యవహారంపై దేశ రాజధాని ఢిల్లీలో విద్యార్థుల ఆందోళనలు కొనసాగుతున్న వేళ కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ప్రతిపక్షాలపై తీవ్ర విమర్శలు గుప్పించారు. విద్యార్థులు, యువతను ప్రతిపక్షాలు రాజకీయ సాధనాలుగా వాడుకుంటున్నాయని ఆయన ఆరోపించారు. విద్యార్థులకు ఎలాంటి అన్యాయం జరగకుండా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. ప్రధాని నరేంద్రమోదీ నాయకత్వంలోని ప్రభుత్వం విద్యార్థులు, యువత సంక్షేమానికి పూర్తిగా కట్టుబడి ఉందని రాజ్‌నాథ్ సింగ్ చెప్పారు. విద్యార్థుల ప్రతి ఆందోళనను విని పరిష్కరించడం ప్రభుత్వ బాధ్యత అని చెప్పారు. ప్రతిపక్ష నేతలు సృష్టిస్తున్న ఆగ్రహ వాతావరణం ప్రజలను, ముఖ్యంగా యువతను తప్పుదోవ పట్టించే విఫలయత్నమేనని విమర్శించారు. నీట్ ప్రశ్నపత్రం లీక్ అంశంపై చర్చకు ప్రభుత్వం మొదటి నుంచే సిద్ధంగా ఉందని రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. ఇలాంటి అంశాలపై చర్చ జరగాల్సిన వేదిక పార్లమెంటేనని, వీధుల్లో కాకుండా సభలోనే ప్రతిపక్షాలు తమ అభిప్రాయాలను వెల్లడించాలని రాజ్‌నాథ్ సూచించారు. పార్లమెంట్ సజావుగా నడిచేలా ప్రతిపక్షాలు సహకరించాలని కోరారు.

# భారీ వరదలతో అఫ్గానిస్తాన్ అతలాకుతలం

**న్యూఢిల్లీ 22 జూలై (జర్నలిస్ట్ డైరీ) :**
తూర్పు అఫ్గానిస్తాన్‌లో ఇటీవల కురిసిన భారీ వర్షాలతో సంభవించిన వరదల వల్ల సుమారు 20 మంది మరణించారని, మేయర్‌తో సహా 100 మంది గల్లంతయ్యారని అఫ్గానిస్తాన్ జాతీయ విపత్తు నిర్వహణ కమిటీకి చెందిన యూసఫ్ హమ్మద్ ప్రకటించారు. ఆ దేశంలోని నూరిస్తాన్ ప్రావిన్స్ రాజధాని పరున్ నగరం ఈ వరదల వల్ల తీవ్రంగా దెబ్బతిన్నది. వరదల్లో గల్లంతైన వారిలో ఈ పరున్ నగర మేయర్ కూడా ఉన్నారు. అలాగే 80 మందికి పైగా గాయపడ్డారు. ఇంకా భారీ ఆర్థిక, ప్రాణ నష్టం వాటిల్లే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఇళ్లు, దుకాణాలు, మున్సిపల్ భవనాలు ధ్వంసమయ్యాయి.
తుఫానులు, కరవులతో సహా ప్రకృతి విపత్తులు, వాతావరణ మార్పుల ప్రభావానికి తీవ్రంగా గురయ్యే దేశాల్లో అఫ్గానిస్తాన్ ఒకటి. అలాగే ప్రపంచంలోని అత్యంత పేద దేశాల్లో కూడా ఒకటి. ఇప్పుడీ వరదలకు పరున్ మున్సిపాలిటీ పూర్తిగా ధ్వంసమైందని అక్కడి ఓ ఎన్‌జీవో ష్వోల్‌కు నాయకత్వం వహిస్తున్న అషిఖుల్లా సఫి వార్తా



సంస్థలకు వెల్లడించారు. సహాయక చర్యలు చేపడుతున్నామని ఆయన తెలిపారు. అఫ్గానిస్తాన్‌లో ఈ బుధవారం వరకు భారీ వర్షాలు, వరదలు కొనసాగుతాయని ఆ దేశ వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. దీనివల్ల ఆ దేశంలోని 10 ప్రావిన్స్‌లు ఈ వరదలకు గురయ్యే అవకాశం ఉందని, ఆ ప్రాంతాలకు దూరంగా ఉండాలని ప్రజలకు అధికారులు సూచించారు.

**అటవీ నిర్మూలనే కారణం**

నూరిస్తాన్ ప్రావిన్స్ దట్టమైన అడవులు, శిఖరాలు, నదులతో పర్యావరణంతో అలరారేది. దీంతో దీన్ని 2020లో జాతీయ ఉద్యానవనంగా ప్రకటించారు. కానీ నూరిస్తాన్‌తో పాటు ఇతర ప్రావిన్సుల్లో అటవీ నిర్మూలన, అక్రమంగా కలప నరికివేత వల్ల భూమి బలహీనపడి వర్షాన్ని గ్రహించే సామర్థ్యం తగ్గింది. దీంతో వరదలు సంభవిస్తున్నాయని అక్కడి మీడియా సంస్థలు పేర్కొన్నాయి. కాబట్టి ఏ ప్రాంతమైనా, ఏ దేశమైనా సహజ వనరులను కాపాడుకోవాలని, లేకపోతే ఇలా వరదలతో ఆర్థిక, ప్రాణ నష్టాలు సంభవిస్తాయని హెచ్చరించాయి.

జర్నలిస్ట్ డైరీ
తెలుగు దినపత్రిక

# ఆల్విన్ కాలనీ ఫేస్ 1 జరిగిన వన్ డే వన్ వార్డ్ కార్యక్రమంలో భాగంగా అధికారులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించిన గాంధీ



**రంగారెడ్డి జిల్లా బ్యూరో, జూలై 22 (జర్నలిస్ట్ డైరీ) :**
ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఆల్విన్ కాలనీ ఫేస్ 1 జరిగిన వన్ డే వన్ వార్డ్ కార్యక్రమంలో భాగంగా కాలనీలలో నెలకొన్న పలు సమస్యలు మరియు చేపట్టవలసిన పలు అభివృద్ధి పనుల పై సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ఐఏఎస్ అధికారి జి. సృజన, జోనల్ కమిషనర్ మయాంక్ సింగ్, డీసీ చాముండేశ్వరి, తాజా మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, మరియు సిఎంసి పలు విభాగాల అధికారులు , కాలనీల రేసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులతో కలిసి సమీక్షా సమావేశం జరిపిన పియేసి చైర్మన్ శ్రీ ఆరెకపూడి గాంధీ. ఈ సందర్భంగా గౌరవ గాంధీ మాట్లాడుతూ వన్ డే వన్ వార్డ్ కార్యక్రమంలో భాగంగా కాలనీల రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులతో సీఎంసీ అధికారులతో ముఖాముఖి సమావేశం నిర్వహించుకోవడం జరిగినది. కాలనీల వాసులు పలు సమస్యలను మరియు చేపట్టవలసిన పలు అభివృద్ధి పనులను కమిషనర్ దృష్టికి , నా దృష్టికి తీసుకురావడం జరిగినది అని తెలియచేసారు.
కాలనీల సమస్యలను ప్రథమ ప్రాధాన్యత గా తీసుకొని త్వరితగతిన పూర్తి అయ్యేలా చూడలని, పనులలో అలసత్వం ప్రదర్శించకుండా త్వరితగతిన పూర్తి అయ్యేలా చూడలని తెలియచేసారు.
ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధి లోనీ రోడ్లు, డ్రైనేజీ , విధి దీపాలు, మంచి నీటి వంటి అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తామని, పార్క్ లను అన్ని హంగులతో, సకల సౌకర్యాలతో సుందర శోభిత వనంలు గా తీర్చిదిద్దుతామని, ఓపెన్ జిమ్ లు ఏర్పాటు చేస్తామని , పిల్లలు, వృద్ధులు సేద తీరడానికి అనువుగా అన్ని రకాల వసతులు ఏర్పాటు చేస్తామని, కాలనీలలో ప్రజలకు చక్కటి ఆహ్లాదకమైన , ప్రశాంతమైన వాతావరణం కల్పిస్తామని తెలియచేసారుఅదేవిధంగాఆల్విన్ కాలనీ వార్డ్ పరిధిలో నెలకొన్న పలు సమస్యలు మరియు చేపట్టవలసిన పలు అభివృద్ధి పనుల పై సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ సృజన తో చర్చించడం జరిగింది , పెండింగ్ లో ఉన్న పనులు త్వరితగతిన పూర్తయ్యేలా అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని, అసంపూర్తిగా మిగిలిపోయిన పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చూడలని , అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని, పనులలో వేగం పెంచాలని సకాలంలో నిధులు మంజూరు అయ్యేలా చూడలని , అభివృద్ధి పనులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడలని,ప్రజలకు అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు కృషి చేయాలని, సీసీ రోడ్ల కు నిదులు మంజూరి చేయాలని, రోడ్ల మరమ్మత్తులు చేపట్టాలని కోరారు. వర్షాకాలం ను దృష్టిలో పెట్టుకొని అసంపూర్తిగా మిగిలిపోయిన నాలల విస్తరణ పనులు చేపట్టాలని, నీటి ప్రవాహం సాఫీగా సాగేలా చూడలని, పార్క్ ల అభివృద్ధి మరియు సుందరీకరణ చేపట్టాలని, పనులలో ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రతి కాలనీ లో పార్క్ లను అభివృద్ధి చేయాలని , ప్రజలకు చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించాలని పియేసి చైర్మన్ గాంధీ కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లడం జరిగినది.
ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని రకాల మౌలిక వసతులు ఏర్పాటు కు కృషి చేస్తామని, ఆల్విన్ కాలనీ వార్డ్ ను అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తామని, శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి శాయ షేక్తుల కృషి చేస్తానని తెలియచేసారు. ప్రతి కాలనీలో ప్రతి ఒక్కరు ఇంటి ఆవరణలో ఇంకుడు గుంత ను తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలని, వర్షపు నీటి ని ఒడిసి పట్టుకోవాలని, ఇంటి ఆవరణ ప్రాంతంలో ఇంకుడు గుంత ను ఏర్పాటు చేసుకొని ప్రతి కాలనీ కి ఆదర్శంగా నిలవాలని ఒక సామాజిక బాధ్యత గా ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలని , మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తడి చేత పొడి చెత్తను వేరు చేసి పారిశుధ్య ఆటో సిబ్బందికి అందచేయాలని, పారిశుధ్య సిబ్బంది కాలనీలలో పేరుకుపోయిన చెత్త చెదరం ,మట్టి కుప్పలను ఎప్పటికప్పుడు తొలగించాలని, చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణంను అందించాలని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో సీఎంసీ ఇంజనీరింగ్ విభాగం అధికారులు. టౌన్ ప్లానింగ్ విభాగం, జలమండలి విభాగం మరియు నాయకులు , కార్యకర్తలు, కాలనీల వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీ లో విద్యార్థులపై లాఠీచార్జ్, రాహుల్ గాంధీ అరెస్ట్ నేపథ్యంలో హైదరాబాద్‌లో కాంగ్రెస్ భారీ ధర్నా

**- ధర్నా లో పాల్గొన్న షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**




**తెలంగాణ బ్యూరో, జూలై 22 (జర్నలిస్ట్ డైరీ) :**
ఢిల్లీలో 'నీట్' పరీక్షల వివాదం, విద్యార్థులపై జరిగిన పోలీసుల లాఠీచార్జీ, అలాగే లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అరెస్ట్‌ను నిరసిస్తూ తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (PCC) పిలుపు మేరకు నేడు హైదరాబాద్‌లో భారీ ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ ధర్నాలో షాద్‌నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ శ్రీ వీర్లపల్లి శంకర్ గారు పాల్గొని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నెక్లెస్ రోడ్‌లోని ఇందిరాగాంధీ విగ్రహం నుంచి రాజ్‌భవన్ వరకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ, ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు దామోదర రాజనర్సింహ, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఢిల్లీలో 'నీట్' పరీక్షల అంశం, విద్యార్థులపై జరిగిన పోలీసుల లాఠీచార్జీకి నిరసనగా ప్రధాని నరేంద్ర మోదీ నివాసాన్ని ముట్టడించేందుకు ప్రయత్నించిన లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గేలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీని పోలీసులు బలవంతంగా ఈడ్చుకెళ్లడంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ ఘటనలను ప్రజాస్వామ్య హక్కులపై దాడిగా అభివర్ణిస్తూ, విద్యార్థులపై బలప్రయోగం చేయడం, ప్రతిపక్ష నాయకులను అణచివేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని కాంగ్రెస్ నాయకులు ఈ సందర్భంగా తీవ్రంగా ఖండించారు. విద్యార్థులకు న్యాయం చేయాలని, బాధ్యులపై తక్షణ చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# నీట్, సీబీఎస్ఈ పరీక్షల్లో అవకతవకలపై సమగ్ర విచారణ జరపాలి

**-విద్యార్థులపై పోలీసు చర్యను ఖండిస్తూ షాద్‌నగర్‌లో నిరసన ర్యాలీ**

**-విద్యార్థుల సమస్యలకు లాఠీచార్జ్ సమాధానం కాదు**

**-కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి**




**రంగారెడ్డి జిల్లా బ్యూరో, జూలై 22 (జర్నలిస్ట్ డైరీ) :**
రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్‌లో ఢిల్లీలో విద్యార్థులపై జరిగిన పోలీసుల చర్యను ఖండిస్తూ నిరసన ర్యాలీ నిర్వహించారు. అమరవీరుల స్థూపం నుంచి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వరకు నిర్వహించిన ఈ ర్యాలీలో వందలాది మంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. నీట్, సీబీఎస్ఈ పరీక్షల నిర్వహణలో అవకతవకలు, పేపర్ లీకేజీలపై బాధ్యత వహించాలని, విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ ఢిల్లీలో జరుగుతున్న ఆందోళనలకు వారు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆందోళనకారులు మాట్లాడుతూ ఢిల్లీలో నిరసన వ్యక్తం చేస్తున్న విద్యార్థులు, యువతపై పోలీసులు లాఠీచార్జ్ చేయడం, బాష్పవాయువు ప్రయోగించడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని అన్నారు. ఘటనల్లో గాయపడిన విద్యార్థులు, నిరసనకారులకు మెరుగైన వైద్యసేవలు అందించాలని కోరారు. ప్రజాస్వామ్య దేశంలో తమ సమస్యల పరిష్కారం కోసం శాంతియుతంగా నిరసన తెలియజేయడం, ప్రభుత్వాన్ని ప్రశ్నించడం ప్రతి పౌరుడి హక్కు అని పేర్కొన్నారు. విద్యార్థుల సమస్యలను చర్చల ద్వారా పరిష్కరించాల్సిన ప్రభుత్వం పోలీసు బలప్రయోగానికి పాల్పడటం బాధాకరమని విమర్శించారు. యువత భవిష్యత్తును నిర్ణయించే పరీక్షల నిర్వహణలో పారదర్శకత, జవాబుదారీతనం కోరడం నేరం కాదని స్పష్టం చేశారు. ఢిల్లీలో జరిగిన ఘటనలపై స్వతంత్ర, నిష్పాక్షిక విచారణ జరిపించాలని, అనవసరంగా లేదా మితిమీరిన బలప్రయోగానికి పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదుపులోకి తీసుకున్న విద్యార్థులు, నిరసనకారుల హక్కులకు భంగం కలగకుండా చూడాలని కోరారు. విద్యార్థుల ప్రశ్నలకు లాఠీచార్జ్ సమాధానం కాదని, ప్రభుత్వం మౌనం వీడి వారి సందేహాలకు సమాధానం చెప్పాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం విద్యార్థి ప్రతినిధులతో తక్షణమే చర్చలు జరిపి, వారి న్యాయమైన డిమాండ్లపై సానుకూల నిర్ణయం తీసుకోవాలని కోరారు. అలాగే కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పి. వెంకటయ్య, ఎం. నరసింహులు, ఎం. తిరుమలయ్య, కె. రవీంద్రనాథ్, వి. శ్రీకాంత్, పవన్ చౌహాన్, టీ. కరుణాకర్, జి. శివారెడ్డి, కే. వెంకటయ్య, బి. సత్యం, జె. లక్ష్మీదేవమ్మ, వలిగే కృష్ణ, చంద్రశేఖర్, ఎల్. రాములు, శ్రీను నాయక్, నక్క బాలరాజ్, అర్జునప్ప, ఎం. జనార్ధన్, ఉపాధ్యాయులు మంజుల, కవిత, సీఐటీయూ రాజు, శీను నాయక్, పరంజ్యోతి, గొర్ల రామ, బీశ్వ కృష్ణయ్య, శేఖర్ గౌడ్, ఎస్ఎఫ్ఐ శివ తదితరులతో పాటు వందలాది మంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# నర్సప్పగూడలో ఘనంగా వన మహోత్సవ కార్యక్రమం

**- సర్పంచ్ కోడిచెర్ల రాజేశ్వరి ఆధ్వర్యంలో**




**రంగారెడ్డి జిల్లా బ్యూరో, జూలై 22 (జర్నలిస్ట్ డైరీ) :**
పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తూ నందిగామ మండల పరిధిలోని నర్సప్పగూడ గ్రామంలో బుధవారం నాడు సర్పంచ్ కోడిచర్ల రాజేశ్వరి ఆధ్వర్యంలో వన మహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.
గ్రామంలోని వివిధ ప్రాంతాల్లో వన మహోత్సవ భాగంలో బాగంగా కమ్యూనిటీ ప్లాంటేషన్ మరియు గ్రామ శివారు లో గల వెంకట సాయి వెంచర్ లో రెండు వేల మొక్కలు నాటడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ కోడిచెర్ల రాజేశ్వరి మాట్లాడుతూ, పర్యావరణ సమతుల్యతను కాపాడడంలో మొక్కల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్కను నాటి, అది పెరిగే వరకు బాధ్యతగా సంరక్షించాలని సూచించారు. హరితహారం కార్యక్రమం విజయవంతం కావాలంటే ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ అప్పల సిద్ధయ్య, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, వార్డు సభ్యులు సత్యం, కృష్ణ, మహేందర్, శేఖర్ బీరప్ప తో పాటు గ్రామస్తులు, యువకులు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని మొక్కలు నాటి వాటి సంరక్షణకు కృషి చేయాలని ప్రతిజ్ఞ చేశారు.

# విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకుంటే సహించేది లేదు

**సీఎం రేవంత్ రెడ్డి కొడంగల్ అంబేద్కర్ సాక్షిగా కేంద్రానికి హెచ్చరిక**






**జర్నలిస్ట్ డైరీ కొడంగల్ జులై 22:-**
కొడంగల్ అభివృద్ధి పనులను పరిశీలించటానికి వచ్చిన సీఎం రేవంత్ రెడ్డి కొడంగల్ మండల కేంద్రంలో రాహుల్ గాంధీ ప్రియాంక గాంధీ, మల్లికార్జున ఖర్గే లను అక్రమంగా అరెస్ట్ చేయటానికి నిరసనగా కొడంగల్ లో సీఎం ఇంటి నుండి భారీ ర్యాలీతో బయలుదేరి అంబేద్కర్ చౌరస్తా దగ్గర నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ కేంద్రంలోని మోదీ ప్రభుత్వం విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వైఖరి వల్ల లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తు అంధకారంలోకి నెట్టబడుతోందని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. నీట్ ప్రశ్నపత్రాల లీకేజీతో విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నారని దీనికి బాధ్యత వహిస్తూ ధర్మేంద్ర ప్రధాన్ ను వెంటనే పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. లేకపోతే తెలంగాణ నేల నుంచే 'సడక్ తో సంసద్' పోరాటాన్ని ప్రారంభిస్తామని స్పష్టం చేశారు. డిల్లీలో శాంతియుతంగా నిరసన తెలుపుతున్న కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ ప్రియాంక గాంధీలతో పాటు విద్యార్థులు యువతపై పోలీసులు దారుణంగా లాఠీచార్జ్ చేయడం బాష్పవాయువు ప్రయోగించడం దారుణమని మండిపడ్డారు. దేశం కోసం రక్తం చిందించడం గాంధీ కుటుంబానికి కొత్తేమీ కాదని స్పష్టం చేశారు. ఈ పోరాటం కేవలం కాంగ్రెస్ బీజేపీల మధ్య మాత్రమే కాదని గాంధీ వారసులకు గాడ్సే వారసులకు మధ్య జరుగుతున్న యుద్ధమని అభివర్ణించారు. గతంలో బీఆర్ఎస్ పాలనలో గ్లోబరీనా సంస్థ చేసిన తప్పుల వల్ల ఇంటర్ విద్యార్థులు తీవ్రంగా నష్టపోయారని ఇప్పుడు కేంద్రంలోనూ పరీక్షల నిర్వహణలో తీవ్ర అక్రమాలు జరుగుతున్నాయని ఆరోపించారు. దేశంలో ఏ పరీక్ష జరిగినా దాని వెనుక ఏదో ఒక కుంభకోణం వెలుగు చూస్తోందని ధ్వజమెత్తారు.

# హైమాక్స్ లైట్లను ప్రారంభించిన షాద్ నగర్ డీసీపీ శిరీష, మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్



**రంగారెడ్డి జిల్లా బ్యూరో, జూలై 22 (జర్నలిస్ట్ డైరీ) :**
రంగా రెడ్డి జిల్లా షాద్ నగర్ మున్సిపాలిటీ 1వార్డు మిలీనియం టౌన్షిప్ లో డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ కార్యాలయం వద్ద టి యు ఎఫ్ ఐ డి సి నిధులతో మంజూరైన హైమాక్స్ లైట్స్ లను ప్రారంభించిన షాద్ నగర్ డీసీపీ శిరీష గారు, మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్ , ఈ కార్యక్రమంలో ఏసిపి లక్ష్మీనారాయణ, పట్టణ సీఐ సీతారాం,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబార్ అలీ ఖాన్, కౌన్సిలర్ గౌస్ జానీ, పెంటయ్య, కొప్పునూరి ప్రవీణ్, రాజు నాయక్, కో ఆప్షన్ సభ్యుడు సయ్యద్ ఖదీర్,పాషా, ముబారక్ అలీ ఖాన్, మహబూబ్,లైక్, ఇసాక్ , అఫ్జల్ ,ఇలియాస్, తదితరులు పాల్గొన్నారు.

5 Journalist dairy
గురువారం 23-07-2026
జర్నలిస్ట్ డైరీ
తెలుగు దినపత్రిక

## క్రిస్టియన్ మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ పథకాలకు దరఖాస్తుల ఆహ్వానం



**(జర్నలిస్ట్ డైరీ) జులై22 వికారాబాద్ :** తెలంగాణ క్రిస్టియన్ మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్, హైదరాబాద్, 2026–27 ఆర్థిక సంవత్సరానికి గాను కుట్టు మిషన్, చిరు వ్యాపారం, ఇ – బైక్, ఇ – స్కూటీ, మోటార్ బైక్ రంగాల కోసం అర్హులైన క్రైస్తవ మైనారిటీల నుండి ఆన్లైన్ దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా మైనారిటీస్ సంక్షేమ శాఖ అధికారి ఎమ్. సుధీర్ మంగళవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. కుట్టు మిషన్, చిరు వ్యాపార యూనిట్లకు 21 నుండి 55 సంవత్సరాల వయస్సు, ఇ – బైక్, ఇ – స్కూటీ, మోటార్ బైక్ యూనిట్లకు 21 నుండి 50 సంవత్సరాల వయస్సు ఉండాలి. కుటుంబ వార్షికఆ దాయం పట్టణ ప్రాంతాలలో రూ. 2,00,000/– లోపు, గ్రామీణ ప్రాంతాలలో రూ. 1,50,000/– లోపు ఉండాలి. ఆసక్తి గల అర్హులైన అభ్యర్థులు పొడిగించబడిన గడువు తేదీ అయిన 19-07-2026 నుండి 31- 07 - 2026 సాయంత్రం 5:00 గంటల వరకు ప్ర్టజూం:7/స్త్రశీఎఎఎం.ఎస్త్రస్త్ర.స్త్రశీజ.ఱఅ / వెబ్సైట్ ద్వారా ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాల కోసం దరఖాస్తుదారులు 04023391067 నంబరును సంప్రదించవచ్చని లేదా https:// tgcmfc.in/ వెబ్ సైట్ ను సందర్శించాలని జిల్లా మైనారిటీస్ సంక్షేమ శాఖ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు. దరఖాస్తు చేసిన నిజప్రతులను సంబంధిత జిల్లా. మైనారిటీస్ సంక్షేమ శాఖ వికారాబాద్ ూ-16 లో గల కార్యాలయంలో అందజేయగలరని తెలిపారు.

## స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌కు శ్రీ అనంత పద్మనాభ స్వామి జాతర ఆహ్వాన పత్రిక అందజేత



**వికారాబాద్ (జర్నలిస్ట్ డైరీ) జులై22**
అనంతగిరి శ్రీ అనంత పద్మనాభ స్వామి దేవస్థానంలో ఈ నెల 24 నుండి 29 వరకు జరిగే ఆషాఢ మాస 'చిన్న జాతర' ఉత్సవాలకు రావలసిందిగా స్థానిక ఎమ్మెల్యే రాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కు ఆలయ ప్రతినిధులు ఆహ్వాన పత్రికను అందజేశారు.
బుధవారం స్పీకర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త ఎం. పద్మనాభం, ఈవో టి. నరేందర్, అర్చక బృందం ఈ పత్రికను అందించారు. ఈ సందర్భంగా జాతరలో జరిగే ధ్వజారోహణం, తొలి ఏకాదశి, గరుడ వాహన సేవ తదితర కార్యక్రమాల వివరాలను స్పీకర్‌కు వివరించారు.

## పంట బీమా అమలయ్యే వరకు బీజేపీ పోరాటం కొనసాగుతుంది

● బిజెపి రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి



**మిడ్జిల్, జులై 22, (జర్నలిస్ట్ డైరీ) :** రాష్ట్రంలోని అర్హులైన ప్రతి రైతుకు ప్రధానమంత్రి ఫసల్ భీమా యోజన అమలయ్యే వరకు భారతీయ జనతా పార్టీ పోరాటం ఆపబోదని బీజేపీ రాష్ట్ర నాయకుడు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి స్పష్టం చేశారు. పంట బీమా పథకాన్ని రాష్ట్రంలో తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మిడ్జిల్ మండల బీజేపీ అధ్యక్షుడు నరేష్ నాయక్ ఆధ్వర్యంలో బుధవారం తహసీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ, ప్రకృతి విపత్తులు, పంట నష్టాలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతులకు పంట బీమా పథకం ఎంతో రక్షణ కల్పిస్తుందని అన్నారు. రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి జాప్యం లేకుండా ప్రధానమంత్రి ఫసల్ భీమా యోజనను అమలు చేయాలని డిమాండ్ చేశారు. రైతుల హక్కులను పరిరక్షించేందుకు బీజేపీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలను ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు.
కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు మురళీకృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్, యువమోర్చా మాజీ జిల్లా అధ్యక్షుడు పల్లె తిరుపతి, మాజీ మండల అధ్యక్షులు లాలు, రమేష్ జీ, చిత్ర శేఖర్ రెడ్డి, వాసుదేవ్, వెంకటరెడ్డి, షహజాది బేగం తదితరులు పాల్గొన్నారు.

# యువత గళం విప్పింది
# గోదీ మీడియా మౌనం పాటించింది

ప్రజాస్వామ్యంలో అధికారాన్ని ప్రశ్నించడం నేరం కాదు. ప్రజల తరపున ప్రశ్నించే స్వరాలను వినడం ప్రభుత్వ బాధ్యత. కానీ ఆ స్వరాలను అణచివేయడం, నిరసనలను భద్రతా సమస్యలుగా చిత్రీకరించడం, వాటి అసలు కారణాలను పక్కనబెట్టి కేవలం శాంతిభద్రతల కోణంలో మాత్రమే చూడడం ప్రజాస్వామ్య ఆరోగ్యానికి మంచిది కాదు. ప్రస్తుతం సోనం వాంగ్‌చుక్ చేపట్టిన నిరాహార దీక్ష, దానికి మద్దతుగా దేశవ్యాప్తంగా యువత చేపడుతున్న ఆందోళనలు ఈ ప్రశ్నలన్నింటినీ మరోసారి దేశం ముందుకు తెచ్చాయి.
సోనం వాంగ్‌చుక్ నిరాహార దీక్ష కేవలం ఒక వ్యక్తి పోరాటం కాదు. పరీక్షా వ్యవస్థలో పారదర్శకత, విద్యా సంస్కరణలు, ప్రశాంత నిరసన హక్కు, ప్రభుత్వ జవాబుదారీతనం వంటి అంశాలపై విస్తృత చర్చకు దారితీసిన ఉద్యమంగా అది మారింది. ఆయన ఆరోగ్యం క్షీణించడంతో ఢిల్లీ పోలీసులు జంతర్ మంతర్ నుంచి ఆసుపత్రికి తరలించారు. పోలీసులు ఇది న్యాయస్థాన ఆదేశాలు, వైద్యుల సలహా మేరకేనని చెబుతుండగా, ఉద్యమకారులు మాత్రం దీన్ని నిరసనను బలహీనపరిచే చర్యగా విమర్శించారు. ఈ రోజు పార్లమెంట్ సమావేశాల నేపథ్యంలో "సంసద్ చలో" పిలుపుతో లక్షలాదిమంది యువత జంతర్ మంతర్ నుంచి పార్లమెంట్ వైపు కదిలారు. ఢిల్లీ పోలీసులు బారికేడ్లు ఏర్పాటు చేసి వారిని అడ్డుకున్నారు. పలుచోట్ల లాఠీచార్జి, బాష్పవాయువు ప్రయోగించినట్లు అంతర్జాతీయ వార్తాసంస్థలు నివేదించాయి. నిరసనకారులు మాత్రం చిన్నచిన్న బృందాలుగా ముందుకు సాగుతూ తమ నిరసన కొనసాగించారు. "వేలాది మంది యువతిపై లాఠీచార్జి , బాష్పవాయువు ప్రయోగం జరిగింది" ఇప్పుడు కేంద్ర విద్యా మంత్రి రాజీనామా మాత్రమే కాదు "ప్రధానమంత్రి రాజీనామా చేయాలని మొత్తం యువత డిమాండ్ చేస్తోంది" అందుబాటులో ఉన్న విశ్వసనీయ వార్తా కథనాల ప్రకారం పెద్దఎత్తున నిరసనలు జరిగాయి, పలుచోట్ల బలప్రయోగం జరిగింది, మొదట్లో విద్యాశాఖ మంత్రి రాజీనామా డిమాండ్ ప్రధానంగా వినిపించింది; కొందరు నిరసనకారులు ప్రధానమంత్రి రాజీనామా చేయాలని కూడా బలంగా నినాదాలు చేశారు. ఈ ఉద్యమం భారతదేశ సరిహద్దులు దాటి అంతర్జాతీయ చర్చగా మారడం విశేషం. రాయిటర్స్, అసోసియేటెడ్ ప్రెస్, ది గార్డియన్ వంటి అంతర్జాతీయ మీడియా సంస్థలు



ఈ పరిణామాలను ప్రముఖంగా ప్రచురించాయి. అవి ప్రధానంగా మూడు అంశాలపై దృష్టి సారించాయి...పరీక్షా వ్యవస్థలో అవకతవకల ఆరోపణలు, యువత అసంతృప్తి, శాంతి యుతంగా, ప్రశాంతంగా తెలిపే ప్రజాస్వామిక నిరసనలపై ప్రభుత్వ దమన నీతి స్పందనను దేశ , విదేశాల్లో అందరూ ఖండిస్తున్నారు.
భారత ప్రధాన మీడియా కవరేజీపై కూడా చర్చ జరుగుతోంది. కొంతమంది విమర్శకులు జాతీయ టెలివిజన్ ఛానళ్లు ఈ ఉద్యమానికి తగిన ప్రాధాన్యం ఇవ్వలేదని అంటున్నారు. మరోవైపు మీడియా సంస్థలు తమ సంపాదకీయ ప్రాధాన్యతల ప్రకారం వార్తలను ఎంపిక చేసుకునే స్వేచ్ఛ తమకు ఉందని వాదిస్తాయి. ఈ రెండు వాదనల మధ్య ఒక విషయం మాత్రం స్పష్టంగా కనిపిస్తోంది. డిజిటల్ మీడియా, స్వతంత్ర జర్నలిస్టులు, అంతర్జాతీయ వార్తాసంస్థలు ఈ ఉద్యమాన్ని విస్తృతంగా చర్చించడంతో ఈ అంశం దేశవ్యాప్త చర్చగా మారింది. సోనం వాంగ్‌చుక్ ఆరోగ్య పరిస్థితిపై కూడా దేశవ్యాప్తంగా ఆందోళన వ్యక్తమైంది. సామాజిక కార్యకర్త అన్నా హజారే ప్రభుత్వం చర్చలకు రావాలని పిలుపునిచ్చారు. ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ప్రశాంత నిరసనలను అణచివేయడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదని వ్యాఖ్యానించారు. మరోవైపు ప్రభుత్వం ఆరోగ్య భద్రత దృష్ట్యా వైద్య సహాయం అందించాల్సిన బాధ్యత తమదేనని పేర్కొంది. ఈ ఉద్యమం వెనుక ఉన్న అసలు కారణాన్ని కూడా విస్మరించకూడదు. గత కొన్నేళ్లుగా వివిధ నియామక పరీక్షలు, ప్రవేశ పరీక్షల ప్రశ్నాపత్రాల లీకేజీలు, పరీక్షల రద్దులు, ఉద్యోగ నియామకాలలో ఆలస్యం వంటి అంశాలు లక్షలాది యువతలో తీవ్ర అసంతృప్తికి కారణమయ్యాయి. పోటీ పరీక్షలకు సంవత్సరాల తరబడి సిద్ధమయ్యే యువతకు ఒక ప్రశ్నాపత్రం లీక్ కావడం కేవలం పరీక్ష రద్దు కాదు; అది వారి సమయం, ఆర్థిక వ్యయం, మానసిక ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపే విషయం.ప్రజాస్వామ్యంలో నిరసన అనేది ప్రభుత్వ వ్యతిరేక చర్య కాదు; ప్రభుత్వాన్ని మరింత బాధ్యతాయుతంగా పనిచేయమని గుర్తుచేసే రాజ్యాంగబద్ధమైన ప్రక్రియ. అదే సమయంలో నిరసనలు కూడా శాంతియుతంగా, చట్టబద్ధంగా కొనసాగడం అవసరం. ప్రభుత్వం బలప్రయోగం కంటే సంభాషణకు ప్రాధాన్యం ఇవ్వడం, ఉద్యమకారులు హింసకు దూరంగా ఉండడం...ఈ రెండూ ప్రజాస్వామ్య పరిపక్వతకు అవసరమైన అంశాలు.ఈ పరిణామం ఒక స్పష్టమైన సందేశాన్ని ఇస్తోంది. నేటి యువత కేవలం ఉద్యోగాల కోసం మాత్రమే పోరాడటం లేదు; పారదర్శకత, సమాన అవకాశాలు, జవాబుదారీతనం, న్యాయమైన వ్యవస్థ కోసం కూడా గళమెత్తుతోంది. ఈ స్వరాన్ని రాజకీయ కళ్లద్దాలతో మాత్రమే చూడకుండా, భారత విద్యా వ్యవస్థ ఎదుర్కొంటున్న నిర్మాణాత్మక సమస్యలపై సమగ్ర సంస్కరణలకు అవకాశంగా ప్రభుత్వం తీసుకోవాలి.చరిత్ర చెబుతున్న ఒక సత్యం ఏమిటంటే ప్రశ్నలను అణచివేయడం ద్వారా ఉద్యమాలు ఆగవు. వాటి కారణాలను పరిష్కరించడం ద్వారానే ప్రజాస్వామ్యం బలపడుతుంది. జంతర్ మంతర్ నుంచి ప్రారంభమైన ఈ చర్చ ఇప్పుడు ప్రపంచ వేదికల వరకు చేరుకుంది. కాబట్టి ఈ ఉద్యమాన్ని కేవలం రాజకీయ సంఘటనగా కాకుండా, భారత యువత భవిష్యత్తు, విద్యా వ్యవస్థ విశ్వసనీయత, ప్రజాస్వామ్య విలువలపై జరిగిన జాతీయ సంభాషణగా చూడాల్సిన అవసరం ఉంది.మీడియా ప్రజల సమస్యలకు అండగా నిలవాలి. ప్రభుత్వం ఇచ్చే లక్షలాది వ్యాపార, వాణిజ్య ప్రకటనల కోసం మాత్రమే కాదు.

**డాక్టర్ కోలాహలం రామ్ కిశోర్**
**9849328496.**

# సిద్ధాపూర్ వ్యవహారంపై కలెక్టర్ తో కాంగ్రెస్ నేతల చర్చ

**-సిద్ధాపూర్ డంపింగ్ యార్డ్‌తో తీవ్ర దుష్ఫలితాలు**
**-షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి**
**-కలెక్టర్‌కు షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి వివరణ**

**రంగారెడ్డి జిల్లా బ్యూరో, ,జూలై 22 (జర్నలిస్ట్ డైరీ) :** సిద్ధాపూర్‌లో డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేస్తే ప్రజలు, రైతులు, పరిసర గ్రామాలపై తీవ్ర ప్రతికూల ప్రభావాలు పడే అవకాశం ఉందని షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి అన్నారు. ఈ మేరకు డంపింగ్ యార్డ్ వల్ల కలిగే దుష్ఫలితాలను వివరిస్తూ రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డికి ప్రజెంటేషన్ ఇచ్చి వినతిపత్రం అందజేశారు. డంపింగ్ యార్డ్ ఏర్పాటు వల్ల భూగర్భ జలాలు కలుషితమయ్యే ప్రమాదం, చెత్త నుంచి వెలువడే రసాయనాలు, విషపదార్థాలు నేలలోకి చేరి వ్యవసాయ భూముల నాణ్యత దెబ్బతినే అవకాశం ఉందని కలెక్టర్‌కు వివరించారు. అదేవిధంగా చెత్త కుళ్లడం ద్వారా వెలువడే దుర్వాసన, హానికర వాయువుల కారణంగా గాలి కాలుష్యం పెరిగి ప్రజల ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపే ప్రమాదం ఉందని తెలిపారు. డంపింగ్ యార్డ్ పరిసరాల్లో దోమలు, ఈగలు, కీటకాలు పెరిగి అంటువ్యాధులు వ్యాప్తి చెందే అవకాశం ఉందని, ముఖ్యంగా చిన్నారులు, వృద్ధులు, అనారోగ్యంతో ఉన్నవారిపై ప్రభావం ఎక్కువగా ఉంటుందని పేర్కొన్నారు. చెత్త నుంచి వచ్చే లీచేట్ (కలుషిత ద్రవం) భూమిలోకి చొచ్చుకుపోతే బోర్లు, బావులు, చెరువులు, ఇతర నీటి వనరులు కలుషితం అయ్యే ప్రమాదం ఉందని వివరించారు. అలాగే డంపింగ్ యార్డ్‌కు ప్రతిరోజూ భారీ వాహనాల రాకపోకలు పెరగడం వల్ల రోడ్లపై ట్రాఫిక్ సమస్యలు, దుమ్ము కాలుష్యం, శబ్ద కాలుష్యం ఏర్పడే అవకాశం



ఉందని తెలిపారు. భవిష్యత్తులో జనాభా పెరిగే కొద్దీ చెత్త పరిమాణం పెరిగి సమస్య మరింత తీవ్రతరం అయ్యే అవకాశం ఉందని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు.

**ప్రత్యామ్నాయ మార్గాలను పరిశీలిస్తున్నాం: కలెక్టర్**

సిద్ధాపూర్ డంపింగ్ యార్డ్ ఏర్పాటు అంశంపై జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి డంపింగ్ యార్డ్ వ్యతిరేక కమిటీ జేఏసీ సభ్యులతో సుదీర్ఘంగా చర్చించారు. ప్రజల అభ్యంతరాలు, స్థానిక పరిస్థితులను పరిశీలించి ప్రత్యామ్నాయ మార్గాలను చూస్తున్నట్లు కలెక్టర్ సూచనప్రాయంగా వెల్లడించినట్లు మాజీ ఎమ్మెల్యే తెలిపారు. దీంతో సిద్ధాపూర్ డంపింగ్ యార్డ్ అంశంలో సానుకూల పరిణామాలు చోటుచేసుకుంటాయనే ఆశాభావం వ్యక్తమవుతోంది. డంపింగ్ యార్డ్‌ను అంగీకరించే ప్రసక్తే లేదు సిద్ధాపూర్‌లో డంపింగ్ యార్డ్ ఏర్పాటు నిర్ణయాన్ని ప్రజలు, కాంగ్రెస్ పార్టీ ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించే ప్రసక్తే లేదని మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రజల ఆరోగ్యం, పర్యావరణం, వ్యవసాయం, భూగర్భ జలాలను కాపాడేందుకు ఈ అంశాన్ని ప్రభుత్వం దృష్టికి అధికారికంగా ప్రభుత్వ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాలని కలెక్టర్‌ను కోరారు. అవసరమైతే ప్రజల పక్షాన మరింత పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని ఆయన తెలిపారు. కలెక్టర్‌ను కలిసిన జేఏసీ ప్రతినిధులు కలెక్టర్‌ను కలిసిన వారిలో మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు శ్యామ్ సుందర్ రెడ్డి, డంపింగ్ యార్డ్ వ్యతిరేక కమిటీ జేఏసీ చైర్మన్ అంబటి ప్రభాకర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎల్లారం శేఖర్ రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు, జేఏసీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్ట్ డైరీ
తెలుగు దినపత్రిక

# ఒకే ఒక్కడి అవిశ్రాంత పోరాటంతో
# షాద్‌నగర్ చౌరస్తా విస్తరణకు కదలిక

**-ప్రస్తుతం ఉన్న 100 అడుగుల మేర రహదారుల విస్తరణకు ప్రతిపాదనలు**

**-ఆక్రమణలు తొలగించి ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలి**

**-అభివృద్ధికి అందరూ సహకరించాలి. జూలై 27 సోమవారం నాడు ఆక్రమణలు తొలగింపు.**

**-షాద్‌నగర్ ఆర్డీవో ఎన్.ఆర్. సరిత తదితర అధికారులు ప్రజాప్రతినిధులు, రాజకీయ పార్టీలు , ప్రజా సంఘాలు హాజరు..**



రంగారెడ్డి జిల్లా బ్యూరో, జూలై 22 (జర్నలిస్ట్ డైరీ)
రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ పట్టణంలోని ప్రధాన చౌరస్తా విస్తరణకు ఎట్టకేలకు కదలిక మొదలైంది. చౌరస్తా విస్తరణకు సంబంధించి మున్సిపల్ కార్యాలయంలో స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధులు, రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాల నాయకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న చౌరస్తా విస్తరణ అంశంపై సమావేశంలో విస్తృతంగా చర్చించి, వివిధ వర్గాల నుంచి సూచనలు, సలహాలు స్వీకరించారు. ఈ సమావేశానికి ఆర్డీవో ఎన్.ఆర్. సరిత, మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్, వైస్ చైర్మన్ అందే మోహన్, మున్సిపల్ కమిషనర్ సునీతా రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్, స్థానిక కౌన్సిలర్లు, కాంగ్రెస్, బీఆర్ఎస్, కార్మిక సంఘాలు, ఎమ్మార్పీఎస్ నాయకులు, ప్రజా సంఘాల ప్రతినిధులు, సీనియర్ జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా ఆర్డీవో ఎన్.ఆర్. సరిత మాట్లాడుతూ షాద్‌నగర్ ప్రధాన చౌరస్తా విస్తరణ కోసం ఎన్నో సంవత్సరాలుగా ప్రజల నుంచి డిమాండ్ వస్తోందన్నారు. చౌరస్తా పరిధిలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాలు ఉండటంతో ఫ్రీ లెఫ్ట్ మార్గంలో వాహనాల రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. చౌరస్తా విస్తరణకు సంబంధించి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపనున్నట్లు వెల్లడించారు. విగ్రహాలను గౌరవప్రదంగా మరోచోటికి తరలించి, రహదారి విస్తరణ అనంతరం ప్రజల డిమాండ్ మేరకు తగిన ఏర్పాట్లు చేస్తామని ఆమె చెప్పారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అంటే తనకు ఎంతో గౌరవమని, ఆయన రూపొందించిన రిజర్వేషన్ వ్యవస్థ కారణంగానే తాను ఆర్డీవోగా ఉన్నానని తెలిపారు. పట్టణ అభివృద్ధి కోసం ప్రజలు, ప్రజా సంఘాలు, రాజకీయ పార్టీలు విశాల దృక్పథంతో ఆలోచించి సహకరించాలని కోరారు. చౌరస్తాను 100 అడుగుల మేర విస్తరించి, నలువైపులా వాహనాల రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాల్సిన అవసరం ఉందన్నారు. చౌరస్తా పరిధిలోని ఆక్రమణలను తొలగించి, రహదారులను విస్తరించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని పలువురు నాయకులు, ప్రజా సంఘాల ప్రతినిధులు సూచించారు. మున్సిపల్ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్, సీనియర్ కాంగ్రెస్ నేత రఘునాయక్, తదితరులు మాట్లాడుతూ... మహనీయుల విగ్రహాల పట్ల అందరికీ గౌరవం ఉందని, అయితే ప్రజల రాకపోకలకు, పట్టణ అభివృద్ధికి విగ్రహాలు అడ్డంకిగా మారకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని సూచించారు. ప్రజల సౌకర్యాలను దృష్టిలో పెట్టుకుని చౌరస్తా విస్తరణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.

**అధికారుల నిర్లక్ష్యం తోనే రోడ్డు ఆక్రమణలు.**

జీతాలు తీసుకుంటూ పనిచేయకుండా ఆఫీస్ లలో కూర్చుంటే కుదరదు. చౌరస్తా విస్తరణ కొరకు విగ్రహాలను ముందు పెట్టి కాలయాపన కాదు. ముందు ఆక్రమణలు తొలగించండి.లి ఈరోజు షాద్ నగర్ మున్సిపల్ కార్యాలయంలో చౌరస్తా విస్తరణ కోసం ఏర్పాటు చేసిన సమావేశంలో కార్మిక సంక్షేమ సంఘం రాష్ట్ర నేత పినపాక ప్రభాకర్ అధికారుల తీరుపై మండిపడ్డారు. రోడ్లు ఆక్రమిస్తూ నిర్మాణాలు చేపడుతుంటే అధికారులు ఏంచేస్తున్నారని, ఇది కేవలం అధికారుల నిర్లక్ష్యమే అని, ఇప్పుడు చౌరస్తా విస్తీర్ణం కోసం అక్కడ విగ్రహాలను వేరే చోటికి తరలించడం కోసం సమావేశం పెట్టి కాలయాపన చేస్తే కుదరదని, ముందుగా రోడ్డు ను ఆక్రమించిన నిర్మాణాలను తొలగించాలని ఆతరువాత విగ్రహాల గురించి మాట్లాడడం సరైంది అన్నారు. శాశ్వత నిర్మాణాలను, బుగ్గారెడ్డి భవనం , కోటీశ్వరుల నిర్మాణాలు కాకుండా చిన్న చిన్న వ్యాపారులను , డబ్బాలను తొలగించి చేతులు దులుపుకోకుండా, ఎంతటి వారైనా అక్రమంగా ఆక్రమించిన నిర్మాణాలు తొలగించి చౌరస్తా విస్తీర్ణం చేయాలని కోరారు.
సీనియర్ జర్నలిస్ట్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ పరిగి రోడ్డు విస్తరణ కోసం రూ.5.70 కోట్ల నిధులు కేటాయించిన నేపథ్యంలో ఆక్రమణలను తొలగించి పనులను త్వరితగతిన ప్రారంభించాలని కోరారు. గతంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చొరవతో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అఖిలపక్ష సమావేశం నిర్వహించిన విషయాన్ని గుర్తుచేశారు. రహదారి విస్తరణలో భాగంగా భవన యజమానులు ఎవరైనా నష్టపోతే వారికి నష్టపరిహారం అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఆర్అండ్‌బీ, విద్యుత్ శాఖ అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేసి రహదారి విస్తరణ పనుల్లో జాప్యం లేకుండా చూడాలని సూచించారు. చౌరస్తా రోడ్డు విస్తరణ ఉద్యమకారుడు ఆర్యన్ రాము మాట్లాడుతూ చౌరస్తా విస్తరణ జరగకపోవడం వల్ల ట్రాఫిక్ సమస్యలతో పాటు రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకొని ఎంతోమంది అమాయకులు ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రహదారి విస్తరణ పనులను చేపట్టాలని కోరారు. బీసీ మహిళా నాయకురాలు జయశ్రీ కూడా రహదారి విస్తరణ పనులను త్వరితగతిన చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. మాజీ మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడు ఒగ్గు కిషోర్ మాట్లాడుతూ రహదారి విస్తరణ అనంతరం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసి, ప్రధాన చౌరస్తాకు 'డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సర్కిల్' గా నామకరణం చేయాలని డిమాండ్ చేశారు. ఎమ్మార్పీఎస్ నాయకుడు పెంటనోళ్ల నరసింహా మాదిగ మాట్లాడుతూ చౌరస్తా అభివృద్ధికి ఎమ్మార్పీఎస్ పూర్తి సహకారం అందిస్తుందని తెలిపారు. రహదారి విస్తరణ అనంతరం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాన్ని సెంట్రల్ చౌరస్తాలోనే ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. షాద్‌నగర్ పట్టణ అభివృద్ధి, ప్రజల రాకపోకల సౌకర్యం, ట్రాఫిక్ సమస్యల పరిష్కారాన్ని దృష్టిలో ఉంచుకుని చౌరస్తా విస్తరణ పనులను త్వరితగతిన చేపట్టాలని సమావేశంలో పాల్గొన్న నాయకులు, ప్రజా సంఘాల ప్రతినిధులు, ప్రజలు కోరారు. ఇందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు, అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు సమన్వయంతో పనిచేసి అభివృద్ధికి సహకరించాలని వారు విజ్ఞప్తి చేశారు. అనంతర ఆర్డీవో సరితా ఒక తీర్మానాన్ని ఆమోదించినట్లు ప్రకటన చేశారు. జూలై 27 సోమవారం నాడు ఆక్రమణలు తొలగింపు ప్రారంభిస్తామని, అందరూ సహకరించాలని, ప్రస్తుతం ఉన్న 100 అడుగుల రహదారిని అభివృద్ధి చేస్తామని, తరువాత విగ్రహాలు తొలగింపు అంశం మాట్లాడదామని చెప్పారు.

## సిద్ధాపూర్ డంపింగ్ యార్డ్ పై దొంగ నాటకాలు వద్దు

**అసలు చట్టాలు చేయాల్సింది ఎవరు? అమలు చేయాల్సింది ఎవరు? ఎవరు మాట ఎవరు వినాలి!. ప్రభుత్వం లో ఉన్న అధికారుల! లేదా ప్రభుత్వాన్ని పాలిస్తున్న పాలకుల,?**
**మూడవాత్ రాంబల్ నాయక్ , చైర్మన్ , సిద్ధాపూర్ డంపింగ్ యార్డ్ వ్యతిరేక పోరాట జెంట్ యాక్షన్ కమిటీ**



రంగారెడ్డి జిల్లా బ్యూరో, జూలై 22 (జర్నలిస్ట్ డైరీ) : బుధవారం నాడు సిద్ధాపూర్ డంపింగ్ యార్డ్ వ్యతిరేక పోరాట జెంట్ యాక్షన్ కమిటీ ఆ ప్రాంతాన్ని ప్రజలతో కలిసి జేసి గారు ఎక్కడికి వస్తున్నారని సమాచారంతో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని నిరసన తెలియజేశారు అనంతరం సిద్ధాపూర్ డంపింగ్ యార్డ్ వ్యతిరేక పోరాట జయంతి ఆక్షన్ కమిటీ చైర్మన్ రాంబల్ నాయక్ మాట్లాడుతూ
ప్రజలను మోసం చేస్తూ సమస్యను పక్కదారి పట్టించే ప్రయత్నంలో నేతలు ఇలాంటి పని చేస్తే జీవితంలో మిమ్ములను ప్రజలు క్షమించరు,

**దీనివల్ల మీ ప్రయోజనాలు ఏమిటి?**

మీ ఉద్దేశంలో ప్రజలు పోరాటం చేయాలా? వద్దా?
మీ పోరాటం ఎవరి పైన! ఎందుకోసం?
సిద్ధాపూర్ డంపింగ్ యార్డ్ జీవో 641 రద్దు చేయడం కోసం సిద్ధాపూర్ డంపింగ్ యాడ్ వ్యతిరేక పోరాట జాయింట్ యాక్షన్ కమిటీ పోరాటం చేస్తూ ఉన్నది. ఎవరు ఎన్ని డ్రామాలాడిన సమస్య పరిష్కరించే వరకు వెనుతిరిగి ప్రసక్తే లేదు అన్ని గ్రామాల తండాల ప్రజలను కలుపుకొని మహా ఉద్యమాన్ని నిర్మిస్తాం ప్రభుత్వం పైన పోరాటం చేస్తాము సిద్ధాపూర్ డంపింగ్ యాడ్ జిఓ 641 రద్దు అయ్యే వరకు పోరాటం చేస్తూనే ఉంటాం, ఎవరు ఎన్ని జిమ్మిక్కులు చేసినా ప్రజలను మోసం చేయలేరు ప్రజలకు అన్ని తెలుసు అన్ని గ్రహిస్తూనే ఉన్నారు దొంగ నాటకాలకు ఫుల్ స్టాప్ పెట్టి, కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి ప్రజల ముందుకు రండి లేదా,ఈ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి దగ్గరికి అందరిని తీసుకెళ్లి సిద్ధాపూర్ డంపింగ్ యార్డ్ జీ ఓ 641 రద్దు అయ్యేదాకా ప్రజలతో కలిసి పోరాటం చేద్దాం ఇది చేసేది ఇంగ్లీష్ పెట్టి కలెక్టర్ కు వినతి పత్రాలు ఇస్తున్నామని నాటకాలలు వద్దు నిజంగా చిత్తశుద్ధి ఉంటే డంపింగ్ యార్డ్ పోవాలని మికు మనసులో నిజంగా ఉంటే ఆ ప్రయత్నం చేయండి తప్ప ఇలాంటి దొంగ నాటకాలతో ప్రజలను మోసం చేయకూడదని కాంగ్రెస్ పార్టీ నాయకులను హెచ్చరిస్తున్నాం మీకు దమ్ము ధైర్యం ఉంటే రాజీనామా చేసి డంపింగ్ యాడ్ కోసం పోరాటాలు చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిద్ధాపూర్ డంపింగ్ యార్డ్ వ్యతిరేక పోరాట జాయింట్ అక్షన్ కమిటీ కో- చైర్మన్ వడ్డే బాలయ్య, బొజ్జ శ్రీనివాస్ రెడ్డి, బిచ్చ నాయక్, బాబు రాజ్ నాయక్, నరేందర్, , మహేష్, రమేష్, శ్రీను, రాజు, తిరుపతి, నాణ్య, తదితరులు పాల్గొన్నారు,

## గంగారం చెరువు సుందరీ కరణ పనులు మరియు అభివృధి పనుల పై సమీక్షా సమావేశం నిర్వహించిన గాంధీ

రంగారెడ్డి జిల్లా బ్యూరో, జూలై 22 (జర్నలిస్ట్ డైరీ) :
చందానగర్ డివిజన్ పరిధిలోని గంగారం చెరువు సుందరీ కరణ పనులు మరియు అభివృధి పనుల పై డీసీ శ్రీనివాస్, హైడ్రా ఇన్స్పెక్టర్ శ్రీ యూనస్, మరియు హైడ్రా అధికారులతో సమీక్షా సమావేశం జరిపిన పియేసి చైర్మన్ రీ ఆరెకపూడి గాంధీ. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ.... గంగారం చెరువు సుందరీ కరణ పనులు మరియు అభివృద్ధి నిర్మాణం పనులు పక్కా ప్రణాళికలు వేసుకొని పనులు ప్రారంభించాలని, ప్రతిపాదనలు సిద్ధం చేసి యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టాలని, పనులలో వేగం పెంచాలని, త్వరితగతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు తెలియచేశారుగంగారం చెరువు సుందరీకరణ అభివృద్ధి పనులు. చేపడుతున్నామని త్వరలోనే చెరువు ను అన్ని హంగులతో అభివృద్ధి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని తెలియచేశారు. చెరువులో కలుషిత నీరు కలవకుండా అన్ని రకాల చర్యలు తీసుకుంటామని, చెరువు చుట్టూ డ్రైనేజీ పైప్ లైన్ వ్యవస్థను ఏర్పాటు చేస్తామని , ఎస్టీపి నీ నిర్మిస్తామని, ప్రజలకు చక్కటి ఆహ్లాదకరమైన. ప్రశాంతమైన వాతావరణం కల్పిస్తామని, చెరువు సుందరీ కరణ మరియు అభివృద్ధి పనుల పై అధికారులకు పలు సలహాలు ,సూచనలు ఇవ్వడం జరిగినది అని తెలియచేశారు. అదేవిధంగా చెరువు



సుందరికరణ లో భాగంగా చెరువు కట్ట పటిష్ఠం పరిచేలా పునరుద్ధరణ , మురుగు నీరు చెరువు లో కలవకుండా ప్రత్యేకంగా చెరువు చుట్టూ నిర్మించే మురుగు నీటి మల్లింపు పైప్ లైన్ నిర్మాణం మరియు అలుగు మరమ్మత్తులు, చెరువు కట్ట బలోపేతం ,పునరుద్ధరణ పనులు, వాకింగ్ ట్రాక్ వంటి పనులు చేపడుతామని తెలియచేసారు. చెరువు సంరక్షణ లో భాగంగా చెరువు చుట్టూ ఫెన్సిగ్ (కంచె) నిర్మాణం మరియు చెరువు యొక్క అలుగు నిర్మాణము మరియు చెరువు సుందరికరణ పనులు చేపడుతున్నాం అని ,చెరువు సుందరికరణ మరియు అభివృద్ధి పనులు నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని, నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడకూడదని, త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో కి తీసుకురావాలని అధికారులకు తెలియచేశారు అదేవిధంగా ప్రణాళిక తో పనులు చేపట్టాలని తెలియచేసారు . అదేవిధంగా చెరువులను సంరక్షణిచడమే ధ్యేయంగా పనిచేస్తున్నాం అన్నారు. అదేవిధంగా గంగారం చెరువును సుందరవనం గా , శోభితవర్ణం గా తీర్చిదిద్దుతామని, అదేవిదంగా చెరువు ల చుట్టూ వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేసి చెరువు ల ను సంరక్షిస్తామని తెలియచేసారు . చెరువు ల అండర్ గ్రౌండ్ డ్రైనేజీ మల్లింపు పైప్ లైన్ నిర్మాణం పనుల గూర్చి అధికారులకు పలు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగినది . ప్రజలకు చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందిస్తామని చెప్పడం జరిగినది , తామర పువ్వులను పెంచి కలుషితం కాకుండా చెరువును సుందరీకరిస్తామని చెప్పటం జరిగినది .చెరువులను సుందరీకరించి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని ,చెరువులు కలుషితం కాకుండా మరియు కబ్జాలకు గురికాకుండా చెరువులను పూర్తి స్థాయి లోసంరక్షిస్తామని , చెరువు చుట్టూ పెన్సింగ్ ఏర్పాటు చేసి వాకింగ్ ట్రాక్ ను ఏర్పాటు చేసి ,ప్రజలకు చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందిస్తామని, అలాగే నియోజకవర్గం లోని అన్ని చెరువులను పూర్తి స్థాయిలో సుందరీకరిస్తామని చెప్పటం జరిగినది చెరువుల పరిరక్షణకు పూర్తి స్థాయిలో చర్యలు తీసుకుంటామని తెలియచేసారు.

## ఎస్ఐఆర్‌లో ప్రశాంతపురి తండా శతశాతం..

**సర్పంచ్ శ్రీనివాస్ నాయక్‌కు ఎమ్మెల్యే ప్రశంసలు**

చింతపల్లి, జూలై 22 (జర్నలిస్ట్ డైరీ) :
చింతపల్లి మండలం ప్రశాంతపురి తండా గ్రామంలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని 100 శాతం విజయవంతంగా పూర్తి చేయడంతో సర్పంచ్ కేతావత్ శ్రీనివాస్ నాయక్ను దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గ్రామాల్లో వృద్ధులు, ఉపాధి కోసం వలస వెళ్లిన వారు, నిరక్షరాస్యులు అధికంగా ఉండటంతో ఎస్ఐఆర్ ప్రక్రియను పూర్తి చేయడం సవాల్‌గా మారుతుందని అన్నారు. అలాంటి పరిస్థితుల్లో బీఎల్‌వోలు, బీఎల్ఏలు, స్థానిక సర్పంచ్ సమన్వయంతో కృషి చేసి 100 శాతం లక్ష్యాన్ని సాధించడం అభినందనీయమని కొనియాడారు. ప్రశాంతపురి తండా సాధించిన ఈ విజయం గ్రామ ప్రజల సహకారం, అధికారులు,




ప్రజాప్రతినిధుల సమిష్టి కృషికి నిదర్శనమని పేర్కొంటూ, ఇదే స్ఫూర్తితో ఇతర గ్రామాలు కూడా ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ విజయలక్ష్మి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు హరి నాయక్ సర్పంచ్ కేతావత్ శ్రీనివాస్ నాయక్‌ను అభినందించారు. గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# బిజినెస్

## క్రూడ్ ఆయిల్ ధరల దెబ్బ..

### వరుసగా మూడోరోజూ నష్టాల్లో ముగిసిన స్టాక్‌మార్కెట్‌లు



దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా మూడో సెషన్‌లోనూ భారీ నష్టాలతో ముగిశాయి. రియల్టీ, పీఎస్‌యూ బ్యాంకింగ్ షేర్లలో అమ్మకాల ఒత్తిడి, పశ్చిమాసియా లో ఉద్రిక్తతలతో ముడిచమురు ధరలు పెరగడం ఇన్వెస్టర్ల సెంటిమెంట్ ను దెబ్బతీశాయి. దాంతో బుధవారం నాటి ట్రేడింగ్‌లో సెన్సెక్స్ 715.06 పాయింట్లు (0.92 శాతం) పతనమై 76,755.05 వద్ద ముగిసింది. నిఫ్టీ 191.45 పాయింట్లు (0.79 శాతం) కోల్పోయి 23,996.25 వద్ద స్థిరపడింది.అదేవిధంగా నిఫ్టీ సూచీ కూడా కీలకమైన 24,000 పాయింట్ల కంటే దిగువకు పడిపోయింది. మార్కెట్ నిపుణుల ప్రకారం.. నిఫ్టీకి 24,200 స్థాయి కీలక నిరోధంగా మారింది. ఈ స్థాయిని దాటితేనే మార్కెట్లో మళ్లీ కొనుగోళ్ల జోరుపెరిగే అవకాశం ఉందని చెబుతున్నారు. మరోవైపు 24,000 దిగువన కొనసాగితే మరింత అమ్మకాల ఒత్తిడి పెరిగి నిఫ్టీ 23,900–23,800 స్థాయిల వరకు పడిపోయే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. నిఫ్టీలో ఇంటర్‌గ్లోబ్ ఏవియేషన్, డాక్టర్ రెడ్డీస్ ల్యాబొరేటరీస్, జియో ఫైనాన్షియల్ సర్వీసెస్ షేర్లు అత్యధికంగా నష్టపోయాయి. నిఫ్టీ మిడ్‌క్యాప్ సూచీ 1.09 శాతం, స్మాల్‌క్యాప్ సూచీ 1.54 శాతం చొప్పున పడిపోయాయి. రంగాల వారీగా చూస్తే నిఫ్టీ రియల్టీ, మీడియా సూచీలు చెరో 2.6 శాతం క్షీణించాయి. ఐటీ, ఫార్మా, ప్రైవేట్ బ్యాంకింగ్ షేర్లు కూడా దాదాపు ఒక శాతం మేర నష్టపోయాయి.

## ఐదు వారాల గరిష్ఠానికి ముడి చమురు ధర..

### -95 డాలర్‌లు దాటిన బ్రెంట్ క్రూడ్ బ్యారెల్..!




అంతర్జాతీయ మార్కెట్లో ముడి చమురు ధరలు మరోసారి భగ్గుమన్నాయి. బ్రెంట్ క్రూడ్ ఆయిల్ ధర గత ఆరు వారాల్లో తొలిసారిగా బ్యారెల్‌కు 95 డాలర్ల మార్కును దాటింది. ప్రపంచ ఇంధన మార్కెట్ లో నెలకొన్న భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, సరఫరా సంబంధిత ఆందోళనలు, మారుతున్న డిమాండ్ పరిస్థితులే ఈ ధరల పెరుగుదలకు ప్రధాన కారణాలని మార్కెట్ విశ్లేషకులు భావిస్తున్నారు.మధ్యప్రాచ్యంలో నెలకొన్న పరిణామాలు, ప్రధాన చమురు ఉత్పత్తి దేశాలు ఉత్పత్తిలో సర్దుబాట్లు చేయడం వంటివి ధరల పెరుగుదలకు దారితీశాయి. ఇది చమురు మార్కెట్లలో మళ్లీ అస్థిరతను సూచిస్తోందని నిపుణులు పేర్కొంటున్నారు. ఇరాన్ మిలిటరీ స్థావరాలపై అమెరికా వైమానిక దాడులు కొనసాగిస్తుండటంతో ప్రతిగా ఇరాన్ కూడా బహ్రెయిన్, కువైట్, జోర్డాన్‌లోని అమెరికా సైనిక స్థావరాలపై దాడులకు పాల్పడుతోంది. దీనికితోడు యెమెన్‌కు చెందిన హూతీ తిరుగుబాటుదారులు సౌదీకి సంబంధించిన నౌకలను దిగ్బంధనం చేస్తామని హెచ్చరించడంతో ఆయిల్ ట్యాంకర్లు తమ రవాణా మార్గాలను మార్చుకుంటున్నాయి.ముడి చమురు ధరల పెరుగుదల ప్రపంచవ్యాప్తంగా ద్రవ్యోల్బణం, రవాణా ఖర్చులపై నేరుగా ప్రభావం చూపే అవకాశం ఉంది. ఇంధనం దిగుమతులపై ఆధారపడిన దేశాల ఆర్థిక వ్యవస్థలకు ఇది సవాలుగా మారనుంది. ఈ నేపథ్యంలో వివిధ దేశాలు ప్రభుత్వాలు, పారిశ్రామిక వర్గాలు మార్కెట్ కదలికలను నిశితంగా గమనిస్తున్నాయి. రానున్న రోజుల్లో ఒపెక్ం దేశాలు తీసుకోబోయే నిర్ణయాలు, అంతర్జాతీయ ఆర్థిక సంకేతాలపై చమురు ధరల గమనం ఆధారపడి ఉంటుందని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

## మరోసారి కార్ల ధరలను పెంచనున్న మారుతి సుజుకి


ప్రముఖ కార్ల తయారీ సంస్థ మారుతి సుజుకి ఆగస్టు 2026 నుండి తన కార్ల ధరలను పెంచనున్నట్లు ప్రకటించింది. మోడల్‌ను బట్టి కార్ల ధరలు గరిష్టంగా రూ.30,000 వరకు పెంచుతున్నట్లు వెల్లడించింది. అయితే మోడళ్ల వారీగా ధరల పెంపును ఇంకా ప్రకటించలేదు. కానీ ఆల్టో కె10, ఎస్-ప్రెస్సో, వాగన్‌ఆర్, స్విఫ్ట్, డిజైర్, బాలెనో, బ్రెజ్జా, ఎర్టిగా, గ్రాండ్ విటారా వంటి మోడళ్లపై ఈ ధరల పెంపు ప్రభావం చూపనుంది. గతంలో జూన్ 2026లో కూడా ధరలు పెంచిన విషయం తెలిసిందే. ముడి పదార్థాల ధరల పెరుగుదల, ఉత్పత్తి వ్యయాలు, ద్రవ్యోల్బణం కారణంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు మారుతి సుజుకి పేర్కొంది.




# స్పోర్ట్స్

## హార్దిక్ పాండ్యా ఔట్.. ముంబై ఇండియన్స్ కెప్టెన్‌గా రోహిత్ రీఎంట్రీ? ఒక్క ఫొటోతో..

ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2026 సీజన్‌లో ముంబై ఇండియన్స్ ఆశించిన స్థాయిలో రాణించలేక అభిమానులను తీవ్రంగా నిరాశపరిచింది. ఈ నేపథ్యంలో జట్టు కెప్టెన్ హార్దిక్ పాండ్యా భవిష్యత్తుపై ఊహాగానాలు జోరందుకున్నాయి. రాబోయే సీజన్‌కు ముందు హార్దిక్‌ను ట్రేడ్ చేసే అవకాశాలపై క్రికెట్ వర్గాల్లో చర్చ సాగుతోంది. చెన్నై సూపర్ కింగ్స్, కోల్‌కతా నైట్ రైడర్స్, రాజస్థాన్ రాయల్స్ వంటి ఫ్రాంచైజీలు హార్దిక్‌ను దక్కించుకునేందుకు ఆసక్తి చూపుతున్నాయని ప్రచారం జరుగుతోంది. అయితే దీనిపై ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు.ఈ పరిస్థితుల్లో ఒకవేళ హార్దిక్ పాండ్యా జట్టును వీడితే ముంబై ఇండియన్స్‌కు కొత్త కెప్టెన్‌ను ఎంపిక చేయాల్సిన అవసరం ఏర్పడుతుంది. ఈ నేపథ్యంలో మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ పేరు మళ్లీ ప్రధానంగా వినిపిస్తోంది. ఇంగ్లాండ్‌లో జరుగుతున్న ది హండ్రెడ్ 2026 టోర్నీలో భాగంగా మంగళవారం జరిగిన ఎంఐ లండన్-సన్‌రైజర్స్ లీడ్స్ మ్యాచ్‌ను ముంబై ఇండియన్స్ యజమాని నీతా అంబానీతో కలిసి రోహిత్ శర్మ ఓవల్ స్టేడియంలో వీక్షించడం అభిమానుల్లో కొత్త చర్చకు దారితీసింది. వన్డే సిరీస్



ముగిసిన తర్వాత కూడా రోహిత్ లండన్‌లోనే ఉండి ఈ మ్యాచ్‌కు హాజరుకావడంతో, అతడిని మళ్లీ ముంబై ఇండియన్స్ కెప్టెన్‌గా నియమించే అవకాశాలపై సోషల్ మీడియాలో ఊహాగానాలు ఊపందుకున్నాయి.రోహిత్ శర్మ స్థానంలో హార్దిక్ పాండ్యాను కెప్టెన్‌గా నియమించిన తర్వాత ముంబై ఇండియన్స్ ఆశించిన ఫలితాలు సాధించలేకపోయింది. గత మూడు సీజన్లలో జట్టు ఒకసారి చివరి స్థానంలో, మరోసారి తొమ్మిదో స్థానంలో నిలవడం అభిమానులను నిరాశకు గురి చేసింది. వైస్ కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ ప్రస్తుతం ఆశించిన ఫామ్‌లో లేకపోవడం, జస్ప్రీత్ బుమ్రా ఫిట్‌నెస్ సమస్యలతో ఇబ్బంది పడుతుండటం, తిలక్ వర్మ నాయకత్వ అనుభవం పరిమితంగా ఉండటం కూడా జట్టు ముందున్న సవాళ్లుగా కనిపిస్తున్నాయి. మరోవైపు రోహిత్ శర్మ ప్రస్తుతం మంచి ఫామ్‌లో ఉన్నాడు. ఇటీవల లార్డ్స్ వేదికగా ఇంగ్లాండ్‌తో జరిగిన వన్డేలో సెంచరీతో మెరిశాడు. ఐపీఎల్ 2026లో గాయం కారణంగా కేవలం తొమ్మిది మ్యాచ్‌లకే పరిమితమైనప్పటికీ, 157 స్ట్రైక్‌రేట్‌తో 283 పరుగులు చేశాడు. ముంబై ఇండియన్స్‌కు ఐదు ఐపీఎల్ టైటిళ్లు అందించిన కెప్టెన్‌గా రోహిత్‌కు ఉన్న అనుభవం, విజయవంతమైన నాయకత్వాన్ని దృష్టిలో ఉంచుకుంటే, అతడే మళ్లీ పగ్గాలు చేపట్టే బలమైన అభ్యర్థిగా కనిపిస్తున్నాడు. అయితే హార్దిక్ ట్రేడ్, కొత్త కెప్టెన్ ఎంపికపై ముంబై ఇండియన్స్ నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.


## డ్రంకెన్ డ్రైవింగ్ కేసులో డేవిడ్ వార్నర్..



సిడ్నీ:
ఆస్ట్రేలియా స్టార్ బ్యాటర్ డేవిడ్ వార్నర్ .. డ్రంకెన్ డ్రైవింగ్ కేసులో ఇరుక్కున్నాడు. ఈస్టర్ సండే రోజున మద్యం సేవించి వాహనం నడిపారు. అయితే పోలీసు చెకింగ్‌లో అతను చిక్కాడు. ఆస్ట్రేలియా జట్టు మాజీ ఓపెనర్ వార్నర్.. ప్రస్తుతం టీ20 బిగ్ బాష్ లీగ్‌లో సిడ్నీ థండర్ జట్టుకు కెప్టెన్సీ బాధ్యతలు చేపడుతున్నారు. బ్రీతింగ్ టెస్టులో వార్నర్‌కు పాజిటివ్‌గా తేలింది. అయితే డ్రంకెన్ డ్రైవింగ్ కేసులో వార్నర్ ప్రత్యక్షంగా కోర్టు ముందు హాజరుకాలేదు. ఆయన తరపున లాయర్ బాబీ హిల్ కోర్టుకు హాజరయ్యారు. మద్యం సేవించిన విషయాన్ని వార్నర్ అంగీకరిస్తున్నట్లు లాయర్ బాబీ తెలిపారు. మీరు వ్యాపారి అయినా, డాక్టర్ అయినా, బెస్ట్ ఓపెనింగ్ బ్యాటర్ అయినా.. డ్రంకెన్ డ్రైవింగ్‌తో అందరికీ ప్రమాదమే అని కోర్టు తన వాదనల్లో పేర్కొన్నది. అయితే ఆగస్టు 18వ తేదీన ఈ కేసులో కోర్టు తుది తీర్పును వెలువరించనున్నది. మద్యం తాగిన కేసులో దొరికిన డేవిడ్ వార్నర్‌కు.. సిడ్నీ థండర్స్ కెప్టెన్సీ బాధ్యతలు కోల్పోయే అవకాశం ఉన్నది.

## అవును.. ఇంగ్లాండ్‌లో చెత్తగా ఆడాం, కానీ! జింబాబ్వేతో సిరీస్‌కి ముందు కెప్టెన్ అయ్యర్ ఇంట్రెస్టింగ్ కామెంట్స్

పసికూన జింబాబ్వేతో మూడు మ్యాచ్‌ల సిరీస్ ఆడేందుకు శ్రేయస్ అయ్యర్ కెప్టెన్సీలోని యంగ్ టీమిండియా జింబాబ్వేకు వెళ్లిన విషయం తెలిసిందే. ఈ నెల 23న తొలి టీ20 మ్యాచ్ జరగనుంది. అయితే ఈ తొలి మ్యాచ్‌కి ముందు కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ మీడియా సమావేశంలో పాల్గొని ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. జింబాబ్వే పర్యటనకు రావడం తనకు తొలిసారి అని, అంతా చాలా బాగుందని అన్నాడు.అలాగే మాట్లాడుతూ.. ఇంగ్లాండ్‌తో తమ ప్రదర్శన అంత బాగా లేదని, కానీ ఆ ఓటముల నుంచి చాలా పాజిటివ్ విషయాలు నేర్చుకున్నాం అంటూ అయ్యర్ పేర్కొన్నాడు. జట్టులో చాలా మంది ఆటగాళ్లకు ఇదే తొలి జింబాబ్వే పర్యటన అని అన్నాడు. వారు వీలైనంత త్వరగా ఇక్కడ పరిస్థితులకు అలవాటు పడతారని విశ్వాసం వ్యక్తం చేశాడు. కాగా, మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్ ఈ నెల 23 నుంచి హరారే స్పోర్ట్స్ క్లబ్‌లో ప్రారంభం కానుంది. ఈ సిరీస్‌లోని మూడు మ్యాచ్‌లు కూడా అదే వేదికపై జరగనున్నాయి. కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ నేతృత్వంలోని




యువ భారత జట్టు ఈ సిరీస్‌లో విజయాలతో ఆత్మవిశ్వాసాన్ని తిరిగి పొందాలని లక్ష్యంగా పెట్టుకుంది.ఇంగ్లాండ్ పర్యటనలో పాల్గొన్న శ్రేయస్ అయ్యర్‌తో పాటు పలువురు ఆటగాళ్లు నేరుగా హరారేకు చేరుకోగా, మిగతా సభ్యులు తాత్కాలిక ప్రధాన కోచ్ వీవీఎస్ లక్ష్మణ్ పర్యవేక్షణలో భారత్ నుంచి జింబాబ్వేకు వెళ్లారు. ఈ సిరీస్‌లో తొలి టీ20 జూలై 23న హరారే స్పోర్ట్స్ క్లబ్‌లో సాయంత్రం 4:30 గంటలకు ప్రారంభం కానుంది. రెండో టీ20 జూలై 25న, మూడో టీ20 జూలై 26న అదే గ్రౌండ్‌లో సేమ్ టైమ్‌కి ప్రారంభం కానుంది.

# స్పిరిట్ బిగ్ అప్‌డేట్ ఇచ్చిన సందీప్ రెడ్డి వంగా

## సంతోషంలో ప్రభాస్ అభిమానులు




పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా దర్శకుడు సందీప్ రెడ్డి వంగా తెరకెక్కిస్తున్న అత్యంత ప్రతిష్ఠాత్మక చిత్రం స్పిరిట్ పై అభిమానుల్లో రోజురోజుకూ అంచనాలు పెరుగుతున్నాయి. సినిమా ప్రకటించిన నాటి నుంచి ప్రతి అప్డేట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతుండగా, తాజాగా దర్శకుడు సందీప్ రెడ్డి వంగా షూటింగ్ పురోగతిపై కీలక సమాచారం వెల్లడించారు. అమెరికాలోని నార్త్ కరోలినాలో జరిగిన తెలంగాణ అమెరికన్ తెలుగు అసోసియేషన్ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న సందీప్ రెడ్డి వంగా, అభిమానులు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న 'స్పిరిట్' అప్డేట్‌ను పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ దర్శకుడు రామ్ గోపాల్ వర్మ కూడా పాల్గొన్నారు. వేదికపై మాట్లాడిన సందీప్ రెడ్డి వంగా, 'స్పిరిట్' చిత్రీకరణ ఇప్పటికే 40 శాతం పూర్తయిందని వెల్లడించారు.అంతేకాదు, ఈ సినిమా ప్రతి ప్రేక్షకుడికి నచ్చేలా రూపొందిస్తున్నామని, ప్రభాస్ అభిమానుల అంచనాలకు ఏమాత్రం తగ్గకుండా ఉంటుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. సందీప్ చేసిన ఈ ప్రకటనతో ప్రభాస్ అభిమానులు సోషల్ మీడియాలో సంబరాలు చేసుకుంటున్నారు. సినిమా షూటింగ్ వేగంగా సాగుతుండటంతో విడుదలపై కూడా త్వరలో మరిన్ని అధికారిక ప్రకటనలు వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. 'స్పిరిట్' అనౌన్స్‌మెంట్ సమయంలో విడుదలైన వాయిస్ టీజర్‌తోనే సినిమా దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఆ తర్వాత వచ్చిన ఫస్ట్ లుక్ పోస్టర్ కూడా అభిమానులను విపరీతంగా ఆకట్టుకుంది. ప్రభాస్‌ను "ఇండియాస్ బిగ్గెస్ట్ సూపర్ స్టార్" అంటూ సందీప్ రెడ్డి వంగా పరిచయం చేయడం అప్పట్లో హాట్ టాపిక్‌గా మారింది.ఈ చిత్రంలో ప్రభాస్ ఓ పవర్‌ఫుల్ ఐపీఎస్ అధికారిగా కనిపించనున్నట్లు సమాచారం. అకాడమీ టాపర్‌గా ఎదిగిన ఓ పోలీస్ అధికారి జీవితంలో జరిగే అనూహ్య పరిణామాలు, అతనిపై వచ్చిన ఆరోపణలు, వాటి వెనుక ఉన్న అసలు నిజం కథలో కీలకంగా ఉండనున్నట్లు తెలుస్తోంది. ప్రభాస్ సరసన బాలీవుడ్ నటి తృప్తి డిమ్రి హీరోయిన్‌గా నటిస్తుండగా, ప్రకాష్ రాజ్, వివేక్ ఒబెరాయ్, కాంచన తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. టీ-సిరీస్, భద్రకాళి పిక్చర్స్ సంస్థలు సంయుక్తంగా ఈ భారీ చిత్రాన్ని నిర్మిస్తున్నాయి.ఇక ఈ కార్యక్రమంలో మరో ఆసక్తికర ఘటన కూడా చోటుచేసుకుంది. సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో వచ్చిన 'యానిమల్' చిత్రంలోని బాబీ డియోల్‌పై చిత్రీకరించిన 'జమాల్ కుడు' పాటకు దర్శకుడు రామ్ గోపాల్ వర్మ స్టెప్పులు వేయడం ప్రేక్షకులను ఆశ్చర్యపరిచింది. ఆ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.



# జన నాయగన్‌తో పూజా హెగ్డేకు షాక్..

## రిలీజ్‌కు ముందు డైరెక్టర్ హెచ్. వినోద్ సంచలన వ్యాఖ్యలు!

దళపతి విజయ్ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న 'జన నాయగన్' చిత్రం గురువారం (జూలై 23) ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుంది. తమిళనాడు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత విజయ్ నటించిన తొలి చిత్రం కావడంతో పాటు, ఆయన కెరీర్‌లో చివరి సినిమా కావడంతో ఈ ప్రాజెక్ట్‌పై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ నేపథ్యంలో దర్శకుడు హెచ్. వినోద్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారాయి.ఇప్పటికే 'జన నాయగన్' చిత్రం తెలుగులో ఘన విజయం సాధించిన 'భగవంత్ కేసరి' కథ ఆధారంగా రూపొందిందనే ప్రచారం జరిగింది. తాజాగా దీనిపై స్పందించిన దర్శకుడు హెచ్. వినోద్, ఆ వార్తల్లో కొంత నిజం ఉందని అంగీకరించారు.అయితే ఇది పూర్తిస్థాయి రీమేక్ కాదని, కథలో అనేక మార్పులు చేసినట్లు స్పష్టం చేశారు. మొదటి భాగంలో సుమారు 60 శాతం, రెండో భాగంలో 20 శాతం మాత్రమే మూల కథ ప్రభావం ఉంటుందని, మొత్తంగా 50 శాతం మాత్రమే 'భగవంత్ కేసరి' నుంచి తీసుకున్నామని వెల్లడించారు. అయితే అందరి దృష్టిని ఆకర్షించిన విషయం హీరోయిన్ పూజా హెగ్డే పాత్ర గురించే. 'భగవంత్ కేసరి'లో కాజల్ అగర్వాల్ డాక్టర్ పాత్రలో కనిపించగా, 'జన నాయగన్'లో పూజా హెగ్డే జర్నలిస్టు (ప్రెస్ రిపోర్టర్) పాత్రను పోషించిందని వినోద్ తెలిపారు. అంతేకాదు, సినిమాలో విజయ్‌తో ఆమెకు రొమాంటిక్ ట్రాక్ లేదని, ప్రేక్షకులు ఊహించినంత స్క్రీన్ స్పేస్ కూడా ఉండదని స్పష్టం చేశారు. స్క్రిప్ట్ సిద్ధం చేసిన సమయంలో పూజా హెగ్డే పాత్రకు మరిన్ని కీలక సన్నివేశాలు రాసినప్పటికీ, సినిమా నిడివి పెరగడంతో వాటిలో చాలావాటిని చిత్రీకరించలేకపోయామని వినోద్ వెల్లడించారు. ఈ కారణంగా పూజా పాత్ర పరిమితమైందని, అందుకు ఆమెకు వ్యక్తిగతంగా క్షమాపణలు కూడా చెప్పానని ఆయన తెలిపారు. ఇటీవల కాలంలో వరుస పరాజయాలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న పూజా హెగ్డేకు 'జన నాయగన్' కీలక చిత్రంగా భావించారు. విజయ్ చివరి సినిమా కావడంతో ఈ ప్రాజెక్ట్ తన కెరీర్‌కు మళ్లీ ఊపు తీసుకొస్తుందని అభిమానులు ఆశించారు. అయితే రిలీజ్‌కు ముందే దర్శకుడు చేసిన ఈ వ్యాఖ్యలు పూజా అభిమానులను కొంత నిరాశకు గురిచేస్తున్నాయి. మరోవైపు, రాజకీయ నేపథ్యం, యాక్షన్ అంశాలతో రూపొందిన ఈ చిత్రంలో విజయ్ నటన, కథలో చేసిన మార్పులు, కొత్త ట్రీట్‌మెంట్ ప్రేక్షకులను ఎంతవరకు ఆకట్టుకుంటాయనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. భారీ అంచనాల నడుమ విడుదలవుతున్న 'జన నాయగన్' బాక్సాఫీస్ వద్ద ఎలాంటి ఫలితం సాధిస్తుందో చూడాలి.

# సంక్రాంతిరేసు నుంచి చిరంజీవి ఔట్..

## -బాబీ సినిమాపై కొత్త ప్రచారం .!

ఒకప్పుడు సంక్రాంతి అంటే తెలుగు సినీ పరిశ్రమకు పెద్ద పండుగగా భావించేవారు. ఆ సీజన్‌లో సినిమా విడుదలైతే భారీ వసూళ్లు ఖాయమనే నమ్మకం నిర్మాతలు, డిస్ట్రిబ్యూటర్లలో ఉండేది. కానీ గత కొన్నేళ్లుగా పరిస్థితులు పూర్తిగా మారిపోయాయని ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. ఒకేసారి పలువురు స్టార్ హీరోల సినిమాలు బరిలోకి దిగుతుండటంతో థియేటర్ల కోసం తీవ్ర పోటీ నెలకొంటోంది. ఫలితంగా స్క్రీన్లు పంచుకోవాల్సి రావడం, కలెక్షన్లు విడిపోవడం వల్ల ఆశించిన స్థాయిలో లాభాలు రావడం లేదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఇలాంటి పరిస్థితుల్లో మెగాస్టార్ చిరంజీవి హీరోగా దర్శకుడు బాబీ తెరకెక్కిస్తున్న భారీ చిత్రంపై ఓ ఆసక్తికర ప్రచారం సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. మొదట ఈ సినిమాను సంక్రాంతి కానుకగా విడుదల చేయాలని చిత్రబృందం భావించినప్పటికీ, ప్రస్తుతం ఆ నిర్ణయాన్ని పునఃసమీక్షిస్తున్నట్లు టాలీవుడ్‌లో వార్తలు వినిపిస్తున్నాయి.భారీ బడ్జెట్‌తో రూపొందుతున్న ఈ చిత్రానికి బాక్సాఫీస్ వద్ద గరిష్ట స్థాయిలో వసూళ్లు రావాలంటే పోటీ లేకుండా సోలోగా విడుదల చేయడం ఉత్తమమనే ఆలోచనలో నిర్మాతలు ఉన్నట్లు సమాచారం. సంక్రాంతి సమయంలో కనీసం రెండు లేదా మూడు పెద్ద సినిమాలు విడుదలయ్యే అవకాశాలు ఉండటంతో, కలెక్షన్లపై ప్రభావం పడే అవకాశం ఉందని విశ్లేషిస్తున్నారట. అందుకే సంక్రాంతి రేసు నుంచి తప్పుకుని సమ్మర్ లేదా మరో అనుకూలమైన ఫెస్టివల్ సీజన్‌లో సినిమాను విడుదల చేసే అంశంపై అంతర్గతంగా చర్చలు జరుగుతున్నాయని ఇండస్ట్రీ వర్గాల్లో టాక్ వినిపిస్తోంది.'వాల్తేరు వీరయ్య' వంటి బ్లాక్‌బస్టర్ తర్వాత చిరంజీవి--బాబీ కాంబినేషన్‌లో వస్తున్న ఈ సినిమాపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. పవర్‌ఫుల్ యాక్షన్, మాస్ ఎంటర్‌టైన్‌మెంట్‌తో ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నట్లు సమాచారం. అందుకే విడుదల విషయంలో ఎలాంటి రిస్క్ తీసుకోకుండా సరైన సమయాన్ని ఎంచుకోవాలని మేకర్స్ భావిస్తున్నట్లు తెలుస్తోంది. అయితే ఈ ప్రచారాలపై చిత్రబృందం నుంచి ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. నిజంగానే మెగాస్టార్ సినిమా సంక్రాంతి బరిలో నుంచి తప్పుకుంటుందా? లేక ముందుగా అనుకున్నట్లుగానే పండుగ సీజన్‌లో విడుదలవుతుందా? అన్నది త్వరలో స్పష్టత వచ్చే అవకాశం ఉంది. ఒకవేళ విడుదల తేదీ మారితే, స్టార్ హీరోల సినిమాల రిలీజ్ వ్యూహాల్లో అది కొత్త ట్రెండ్‌కు నాంది పలికే అవకాశముందని సినీ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.



# రాకా షూటింగ్‌కు బ్రేక్..

## -అల్లు అర్జున్ ఫ్యామిలీ వెకేషన్‌కు ఎక్కడికెళ్లిందో తెలుసా..?



టాలీవుడ్ ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ ప్రస్తుతం కోలీవుడ్ స్టార్ డైరెక్టర్ అట్లీ డైరెక్షన్లో 'రాకా' సినిమా చేస్తున్నాడని తెలిసిందే. సైన్స్ ఫిక్షన్, యాక్షన్ ఎలిమెంట్స్‌తో వస్తోన్న ఈ చిత్రం ముంబైలో షూటింగ్ జరుపుకుంటోంది. ప్రొఫెషనల్ కమిట్‌మెంట్స్‌తో బిజీబిజీగా ఉండే అల్లు అర్జున్ తీరిక దొరికితే ఫ్యామిలీతో సరదా సమయం గడిపేందుకు రెడీగా ఉంటాడని ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. రాకా షూటింగ్ నుంచి చిన్న బ్రేక్ తీసుకున్నాడు. బన్నీ ఫ్యామిలీ ఈ బ్రేక్ టైంలో వెకేషన్ ట్రిప్ ప్లాన్ చేశారు.ఇంతకీ వీరంతా ఎక్కడికెళ్లారనే కదా మీ డౌటు. ఆస్ట్రియన్ ఆల్ప్స్ పర్వతాల్లో చక్కర్లు కొడుతోంది బన్నీ ఫ్యామిలీ. అల్లు అర్జున్ సతీమణి స్నేహా రెడ్డి, అయాన్, అర్హతో కలిసి Innsbruck సమీపంలోని Nordkette Mountain Rangవ పైకి వెళ్లాడు. సముద్ర మట్టానికి 1,905 ఎత్తులో నుంచి దిగువన వంకరగా ప్రవహించే ఇన్న నది అద్భుతమైన సుందర దృశ్యాలను వీక్షిస్తూ సేద తీరారు. డార్క్ బాంబర్ జాకెట్, కార్గో ప్యాంట్ వేసుకున్న బన్నీ, మరోవైపు స్నేహ సేమ్ మ్యాచింగ్ జాకెట్‌తో కలిసి స్పెషల్ అట్రాక్షన్‌గా కనిపిస్తున్నారు. బన్నీ గ్రీనరీలో కూతురు అర్హతో కలిసి ఆడుకోవడం చూడొచ్చు. అల్లు అర్జున్ ఆస్ట్రియా టూర్ స్టిల్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి. రాకాలో బాలీవుడ్ స్టార్ హీరోయిన్ దీపికా పదుకొణె హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ ప్రాజెక్టులో ఇప్పటికే మలయాళ నటి ఫెమినా జార్జ్, పంజాబీ నటి నైలా గ్రేవల్ భాగమైనట్టువార్తలు కూడా వచ్చాయి. తెలుగు నటి సిరి హన్మంతు 'రాకా' చిత్రంలో జాయిన్ అయింది. యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా వస్తోన్న ఈ చిత్రాన్ని సన్ పిక్చర్స్ తెరకెక్కిస్తోంది. ఈ మూవీని 2027 చివరలో విడుదల చేయనున్నారు. ఈ చిత్రానికి సాయి అభ్యంకర్ మ్యూజిక్ డైరెక్టర్‌గా పనిచేస్తున్నాడు.

# ధనుష్ కోసం 'లెనిన్' దర్శకుని కథ?

'లెనిన్'తో భారీ విజయాన్ని అందుకున్న దర్శకుడు మురళీకిశోర్ అబ్బూరి, తన తదుపరి సినిమాపై ఫోకస్ పెట్టారు. రూరల్ బ్యాక్‌డ్రాప్ కథతో 'లెనిన్'ని తెరకెక్కించిన ఆయన.. తన నెక్ట్స్ సినిమాకు కూడా అదే నేపథ్యాన్ని ఎంచుకున్నట్టు సమాచారం. అయితే.. ఈసారి పాత్రలు, భావోద్వేగాలు కొత్తగా ఉంటాయట.తమిళ అగ్ర నటుడు ధనుష్ ఇమేజ్‌కి సరిగ్గా సరిపోయేలా మురళీకిశోర్ ఈ కథను డిజైన్ చేశారట. త్వరలోనే ధనుష్‌కి కథ వినిపించనున్నట్టు సమాచారం. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ సంస్థ ఈ చిత్రాన్ని నిర్మించనుంది. దీనికి సంబంధించిన అధికారిక ప్రకటన రావాల్సివుంది.



Printed, Published and Owned by SITARALLA SRIRAMULU and Printed at M/s SRI DIVYA PRINTERS, Plot No. 33 & 34, 2nd Floor, Vasthu Colony, LB Nagar, Ranga Reddy, Telangana - 500074 and Published at H.No. 10-1-101/10. Bhagya Nagar Colony, Lingojiguda, Saroornagar, Ranga Reddy, Telangana - 500035. EDITOR: SITARALLA SRIRAMULU , RNI. No. TELTEL/2015/62524. Cell: 9966443465